VISALAANDHRA, VIJAYAWADA. PHONE: No.376

700745 19-12-60

విశాలాంధ్ర

4 పేజీలు 7 నయాపైసలు రిజిష్టర్డు నెం. A 193

సంపుటి 10] విజయవాడ • 19 డిసెంబరు 1960 సోమవారం • సంచిక [262

కేప్‌టవున్ హోటళ్ళలో జాతి విచక్షణ తొలగించేందుకు ఉద్యమం

జోహాన్నస్‌బర్గ్, డిసెంబరు 18

కేప్‌టవున్‌లోని హోటళ్ళలో జాతివివక్షనను తొలగించేందుకై చడీచప్పుడూ లేకుండా ఒక ఉద్యమం సాగుతున్నది. తమకు సానుభూతిపరులైన తెల్లవారితోకలసి రంగు జాతులవారు యీహోటళ్ళలోకెళ్ళి ఒక్కటేబుల్ వద్ద కూర్చుని వస్త్రంవలవలింగా అడుగుతున్నారు. అయితే ఒకటి రెండు సందర్భాలలోతప్ప మిగిలిన హోటల్ వాళ్ళూ, భోజనం వడ్డించలేదు.

కాగితంగుజ్జు, రేయాన్ పరిశ్రమాభివృద్ధికి అటవిసంపద పరిశోధన

న్యూఢిల్లీ, డిసెంబరు 18

భారతదేశంలో కాగితంగుజ్జు, రేయాన్, టీమరట్టలు మున్నగు పరిశ్రమల అభివృద్ధిని సాధించడానికి ప్రభుత్వం ఖర్చుపెట్టడానికి పూర్వం దేశంలోని అడవులలో ఆయా పరిశ్రమలకు తగిన ముడిసరుకు ఎంత లభ్యంకాగలదో విదేశ సాంకేతిక ప్రవీణుల సాయంతో ప్రభుత్వం పరిశోధన సాగించగలదని తెలుస్తున్నది.

'క్రమక్రమంగా అన్నీ సోషలిస్టు దేశాలుగా మారక తప్పదు'

అనంతపురం బహిరంగసభలో కమ్యూనిస్టునాయకులు బసవపున్నయ్యగారి ప్రసంగం

లావోస్‌లో ఉభయపక్షాల రాజీకి సౌవన్నా ఫౌమా ప్రయత్నం

కాంబోడియా, డిసెంబరు 17

లావోస్‌లో వామపక్షాల నాయకులకు, మితవాదపక్షాల నాయకులకు మధ్య రాజీకుదిర్చి అంతర్యుద్ధాన్ని ఆపుజేయించడానికై తాను ఉభయపక్షాల నాయకులతో సంప్రతింపులు ప్రారంభించానని లావోస్ ప్రధాని సౌవన్నా ఫౌమా నేడిక్కడ ప్రకటించారు

ఈయన కొన్నిరోజుల క్రితం లావోస్ వదలిపెట్టి ఇక్కడ చేరుకొన్న విషయం పాఠకులకు తెలుసు.

తాను, పాథెట్ లావో గెరిల్లా ఉద్యమ నాయకుడు తన సవతితల్లి కుమారుడు అయిన సూపానువాంగ్, కమ్యూనిస్టు వ్యతిరేక మురానాయకుడు జనరల్ సోసవాన్, నామ్‌పెక్‌లో సమావేశమై లావోస్ యుద్ధవిరమణ సమస్యపై చర్చలు సాగించితే మంచిదని అభిప్రాయ పడుతున్నానని ఇందుకై తక్కిన ఇద్దరినీ తాను ఆహ్వానించానని సౌవన్నా ఫౌమా అన్నారు.

"ఈ సమావేశంలో పాల్గొనడానికి సూపానువాంగ్ అంగీకరించారనికూడా ఆయన చెల్లడించారు.

బ్రిటన్, ఫ్రాన్సు దేశాలు తమ కార్యక్రమాన్ని మొదటినుండి బలపరుస్తున్నట్లు [illegible] తెలపడం లేదనీ అన్నారు.

"కొన్ని సంవత్సరాలలో లావోస్ మొత్తం కమ్యూనిస్టు దేశంగా మారిపోకుండాదేయగలభద్రతం ఇదొక్కటే. దేశంలో వివిధ దృక్పథాలున్న వారి సహకారం లేకుండా ప్రగతిపర ప్రభుత్వం ఏర్పరచడం సాధ్యంకాదని అమెరికాకు చెప్పకెప్పడం ముఖ్యం" అని అన్నారు సౌవన్నా ఫౌమా.

నిర్జనంగా వున్న లావోస్ రాజధాని

వియంతియాన్, డిసెంబరు 17

లావోస్ రాజధాని నుండి ప్రజలు పెళ్ళిపోతూనే వున్నారు. నగరమంతా నిర్మానుష్యంగావుంది. విరాడపిల్బుండీ, దుకాణదారులుగా వున్న చైనా దేశీయులు కూడ వెళ్ళిపోతున్నారు.

వియంతియాన్ తమ కళాకారులు తిరుగుబాటుదారుల చాయకులు నేడు ప్రకటించారు.

కాని, నగరంలో కొన్ని భాగాలలో చెల్లాచెదురుగా యుద్ధం కొనసాగుతూ వుంది. కమ్యూనిస్టు అనుకూలపక్షంలో ప్రధానమయిన గారిల్లా సమ్మెట దళాలు, పాథెట్ లావో గెరిల్లా దళాలు నగరాన్ని ఖాళీచేసి ఉత్తరదిశగా వెళ్ళాయి.

లావోస్‌లో జోక్యానికి న్యూజిలాండ్ వెనుకంజ

వెల్లింగ్‌టన్, డిసెంబరు 17

"ఆగ్నేయాసియా కూటమి లావోసులో జోక్యం కలిగించుకోవడం ప్రస్తుత పరిస్థితుల్లో సమంజసమే కాదు. మనిలా ఒడంబడిక ప్రకారం అది సరియైనదికాదు" అని న్యూజిలాండ్ ప్రధానమంత్రి కీత్ హోల్ యోకే అన్నారు.

"అయితే అక్కడ పరిస్థితులు క్షీణించి వున్నాయి, సోవియట్ యూనియన్ నుండిలక్కిడికి మందుగుండుకూడా సరఫరాఅవుతున్నది"అని ఆయన ఆరోపించారు.

వియంతియాన్ నుండి భారత పౌరుల తరలింపు

న్యూఢిల్లీ, డిసెంబరు 17

లావోస్‌లో ఇటీవల జరుగుతున్న ఘర్షణల ఫలితంగా వియంతియాన్‌లోని భారత దౌత్య సిబ్బంది, అక్కడున్న భారత పౌరులు వెళ్ళిపోయినట్లు నేడిక్కడికి వార్తలందాయి. భారతీయులంతా క్షేమంగా వున్నట్లు కూడా తెలిసింది.

ఇంగ్లండులోని భారత కార్యాలయ గ్రంథాలయం

భారత ప్రభుత్వంతో చర్చలకు జనవరిలో బ్రిటిష్ మంత్రి రాక

న్యూఢిల్లీ, డిసెంబరు 17

బ్రిటిష్ కామన్వెల్తు వ్యవహారాల కార్యదర్శి డంకన్ సాండిస్ వచ్చేనెలలో భారతదేశం రానున్నారు. అప్పుడు భారత ప్రభుత్వంతో ఇంగ్లండులో నున్న భారత కార్యాలయ గ్రంథాలయం విషయమై చర్చిస్తారు.

లండన్ భారత రాష్ట్రీయ పరిశోధన సాంస్కృతికశాఖ మంత్రి అమెరికా వెళుతూ లండన్‌లో ఆగి కామన్వెల్తు వ్యవహారాల మంత్రి డి. ఎం. అల్టన్‌తో యీవిషయమై చర్చలుజరిగించారు -18 సంవత్సరాలుగా తగిలిపోతూ వున్న ఈ సమస్యలో సంతృప్తికర మైన సమాధానం బ్రిటన్‌వైపునుండి ఇంకా అందకపోయినప్పటికీ ప్రస్తుతం పరిస్థితి కొంత మెరుగైందని అంటున్నారు.

జాతీయ మ్యూజియం

శ్రీ రాధాకృష్ణన్‌చే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, డిసెంబరు 17

జాతీయ వస్తు ప్రదర్శనశాల (మ్యూజియం)కు ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడిక్కడ ప్రారంభోత్సవం చేయనున్నారు.

ఈ ఉపఖండంలో నాగరికత తొలి రోజులనుండే అంటే రెండు వేల అయిదువందల సంవత్సరాల చరిత్రగల మొహంజోదారో, హరప్పా నాగరికతలనుండి 1857 ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం వరకూ వివిధ దశలలోని కళాఖండాలనూ, వస్తువులనూ ఈ మ్యూజియంలో భద్రపరచారు నేటి ప్రజలు రేపు సోమవారంనుండి సందర్శించవచ్చు.

ఈ మ్యూజియం భవన నిర్మాణ మొదటిదశకు రు. 55 లక్షలు ఖర్చయినాయి.

నేపాల్‌లో మాజీ ప్రధానుల అరెస్టు

కమ్యూనిస్టులపై పెద్ద యెత్తున దాడికి పూనుకున్నట్లు వార్తలు

కాఠ్మండు, డిసెంబరు 17

నేపాల్ మాజీ ప్రధాన మంత్రులు టంకా ప్రసాద్ ఆచార్య, డాక్టర్ కె. ఐ సింగులను నిన్నరాత్రి ప్రొద్దుపోయిన తరువాత పోలీసులు దాడిచేసి కస్టడీలోకి తీసుకున్నారు.

ఈ సందర్భంలో పోలీసులు సైన్యం సహాయంతో ప్రజాపరిషత్ నాయకులు భద్రకాలీమిశ్రా, ప్రజాతంత్ర మహాసభ నాయకులు రంగనాథశర్మలతో పాటు అనేకమంది నాయకులను కస్టడీలోకి తీసుకున్నారు.

ఈ నాయకులందరినీ వారు ఇళ్ళల్లో వుండగానే పోలీసుల అరెస్టు చేశారు. వారిని డిటెన్షన్ కేంద్రాలకుపంపారు.

అనేక జిల్లాలలోకూడా అరెస్టులు సాగాయి. వివిధ జిల్లాలలోని రాజకీయ పార్టీల నాయకులను అనేకమందిని కూడా అరెస్టుచేసినట్లు అనధికార వార్తలకల్ల తెలుస్తోంది.

జిలెనక్‌లో (వున్నవారిని మార్డాకి ఎవరినీ అనుమతించడం లేదు. అరెస్టుయినవారిని బాగానే చూస్తున్నారని అధికారులు ప్రకటించారు.

నేపాల్‌లోని వివిధ జిల్లాలలో ప్రశాంతంగానే వుందని నేపాల్ ప్రభుత్వ రేడియో నేడు ప్రకటించింది.

బహిష్కరణ చేయబడ్డ ప్రభుత్వం అంతకు ముందు నిర్బంధాలు విధించిన పత్రికలు ఇప్పుడు మార్కెట్‌కు వస్తున్నాయని కూడా ఆ రేడియో తెలిపింది.

ఇదిలావుండగా, నేపాల్ లోని కమ్యూనిస్టు పార్టీ ముఖ్యులపై పెద్ద ఎత్తున దాడి ప్రారంభమైనట్లు తెలుస్తోంది. అయితే వారిలో చాలామంది అజ్ఞాతవాసంలోకి వెళ్ళినట్లు అనధికార వర్గాలు తెలుపుతున్నాయి

బహిష్కరణ చేయబడిన కొయిరాలా ప్రభుత్వంలోని అయిదుగురు సభ్యుల అరెస్టు ఇంకా అధికారికంగా తెలియలేదు. కొయిరాలా అనుచరులైన మాజీ ప్రధాని జనరల్ సుర్య బహదూర్ థాపా, ఎస్. ఐ. రానా, కాఠ్మాండూ గౌతమలు (వారిప్పుడు నేపాల్‌లోలేరు) త్వరలో ఇక్కడకు రానున్నదీ, లేనిదీ కూడా తెలియరావడం లేదు.

నేపాల్‌లో మాజీ మంత్రుల ఇళ్ళ సోదా

కాఠ్మండూ, డిసెంబరు 17

కొయిరాలా ప్రభుత్వంలో మంత్రులుగా వున్నవారి ఇళ్ళను పోలీసులు నేడు సోదాచేసి, శ్రీ బి. కొయిరాలా, యస్.పి. ఉపాధ్యాయా ఇళ్ళనుండి కొన్ని కాగితాలను ఆస్తి చేసి తీసుకొని వెళ్ళారు.

ఈ ఇళ్ళచుట్టూ పోలీసులు కాపలా వున్నారు. వీరు వచ్చే పొయ్యేవారిని ప్రశ్నించి వారిపై నిఘా వుంచుతున్నారు.

ఇదిఇలావుండగా, నేపాల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీ భద్రకర్మ అజ్ఞాతవాసంలోకి వెళ్ళారని తెలుస్తున్నది. వీరిపై అరెస్టు వారంటున్నది. ఇదీకాక కొయిరాలా మంత్రివర్గంలోని మంత్రులూ, ఉపమంత్రులూ అయిదుగురి జాడ తెలియరావడంలేదు.

నేపాల్‌లోని కొన్ని దినపత్రికలు రాజుమహేంద్ర విజ్ఞప్తిమ కొనియాడుతూ తిరిగి వెలువడ్డాయి. వీటిలో బాల్ భిచార్ అనే పత్రిక సంపాదకీయాన్ని నేపాల్ రేడియో ప్రసారం చేసింది. రాజా చర్యలు నిజమైన విప్లవంగా ఈ పత్రికలు చిత్రిస్తున్నాయి. నేపాల్ కాంగ్రెస్‌ను ఖండిస్తూ ఇదిసంపాదకీయాలు వ్రాశాయి.

వీరగంజ్ పట్టణ అభివృద్ధి అధికార నేపాలీ కాంగ్రెస్ లక్ష్మణ్ కార్యదర్శి అయిన గణేంద్రవీరణ్ రావాల్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

కొయిరాలా మంత్రివర్గాన్ని నేపాల్ రాజు అరెస్టు చేయించాడు విదేశాల్లోవున్న ముగ్గురు మంత్రులు తిరిగి నేపాల్‌కు రారని అనుకొంటున్నారు. వీరిలో జనరల్ సబీ రాణా మంత్రి కిలతాల్లోను, మరికొద్దరు అమెరికాలో యూరప్‌ల్లో నూ ఉన్నారు.

రాచరిక సైన్యాల సంపూర్ణ విజయం

ఇథియోపియాపై రాజు అజమాయిషీ

అడిస్‌అబాబా, డిసెంబరు 17

మూడు గంటలపాటు జరిగిన కొట్లాటలో ఇథియోపియా రాజు హెయిలీ సెలాసీ అనుకూల సైన్యాలు తిరుగుబాటు సైన్యాలపై పూర్తి విజయాన్ని సాధించాయని రాయిటర్ విలేకరి కథనం.

ఇంకా ఈ క్రింది వివరాలందాయి.

పరిస్థితి ప్రభుత్వం అదుపులోవున్నది. బ్రిటిషు పౌరులంతా క్షేమంగా వున్నారు.

చరిత్రగతి నాపడం ఎవరి తరమూ కాదని స్పష్టీకరణ

దాసప్పనగర్, (అనంతపురం) డిసెంబరు 18

'అరటి గెలలో ఒక్కొక్క కాయ ముగ్గుతూ పండుకావటం తప్పనట్లు అన్ని దేశాలూ క్రమేణా సోషలిస్టు దేశాలుగా మారకతప్పదు' అని కమ్యూనిస్టు నాయకులు శ్రీ మాకినేని బసవపున్నయ్యగారు నిన్న ఇక్కడ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుమహాసభ సందర్భంగా ఏర్పరచిన సభలో ప్రసంగించారు.

సభకు శ్రీ తరిమెల నాగిరెడ్డి(ఎం.పి.) గారు అధ్యక్షత వహించారు.

శ్రీ బసవపున్నయ్యగారు ఇలా ఉపన్యసించారు

"దాదాపు 25 ఏండ్ల క్రిందట ఆంధ్రలో కమ్యూనిస్టుపార్టీ 70 మంది సభ్యులతో ప్రారంభమైంది. దాని రాను రాను పరిణామం పొందుతూ ఏకైక ప్రతిపక్షంగా ఈనాడు నిలిచింది. అచంచల విశ్వాసముతో మార్క్సు సిద్ధాంతాలను నమ్మి పురోగమిస్తూ వున్నది.

సోషలిస్టువ్యవస్థ విశిష్టత

నేడు ప్రపంచమంతటా సోవియట్ రష్యాలోని సోషలిస్టు వ్యవస్థ అద్భుత మైనదిగా గుర్తింపబడుతోంది. ఇప్పుడు ఏ కొత్తయుద్ధం వచ్చినా, వ్యవసాయంలో ఏ కొత్తపద్ధతి కనుక్కొన్నా, ఏ రంగములో చూచుకున్నా రష్యా ముందంజ వేస్తూ వుంది. దీనితోడుగా యిప్పుడు చైనా మొదలగు సోషలిస్టు దేశాలు యేర్పడినాయి. ప్రపంచ జనాభాలో మూడోవంతుకు పైగా, కమ్యూనిస్టుల నాయకత్వాన యేర్పడిన సోషలిస్టు వ్యవస్థలో పురోగమిస్తున్నారు ఇది వరకు కమ్యూనిస్టుపార్టీ నాశన మౌతుందని అనుకున్నవారు, పోమిలిజం జయప్రదం కాదనుకున్నవారు కూడా ప్రపంచంలో కమ్యూనిస్టు పార్టీ జయిస్తుందనీ, సోషలిస్టు వ్యవస్థ ఏర్పడుతుందనీ గుర్తించారు. కాని, ఎంతవరకూ ఈ పరిణామాన్ని ఆలస్యం చేయాలని వారు ప్రయత్నిస్తున్నారు. అరటిగెలలో ఒక్కొక్క కాయ ముగ్గుతూ వచ్చినట్లు అన్ని దేశాలూ సోషలిస్టు దేశాలుగా మారకతప్పదు. ఈ మార్పంతా అశేషత్యాగ మూర్తుల బలిదాన ఫలితమే.

ఈనాడు యే మూలమూలచూచినా ప్రజలకుపైరవ్యం కలుగుతూవుంది. కమ్యూనిస్టులైన మేము ముందుండి ఆంధ్రరాష్ట్ర స్థాపనకు పోరాడాము. జమీందారీ విధానానికి వ్యతిరేకంగా పోరాడాము. ప్రాజెక్టుల కోసరం పోరాడాము. ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. విశాలాంధ్ర వచ్చింది ఆ తర్వాతకూడా వివిధ ప్రజా సమస్యలపైన కమ్యూనిస్టులం పోరాటాలు నడిపాము. కమ్యూనిస్టుపార్టీ ప్రభావమే లేకపోతే యిప్పటి భారత దేశ చరిత్ర వేరుగా వుండేది.

కాంగ్రెస్ పాలనలో ప్రజల దుస్థితి

పదమూడేండ్ల కాంగ్రెసు పాలనలో ప్రజలకష్టాలు, పన్నులభారం ఎక్కువైంది. ప్రాజెక్టులు కడుతున్నారు. కాని కొన్ని కొట్టుకుపోతున్నాయికూడా. రోడ్లు నిర్మిస్తున్నారు. కాని కంట్రాక్టరులు, వారి అనుయాయులు జేబులు నింపుకుంటున్నారు తాడు త్రాగుతున్నారు. బలిసిపోతున్నారు. అయినా అడిగేదిక్కులేదు.

"బలిహీనపడిన పార్టీలన్నీ 1955 ఎన్నికల్లో డబ్బుకై డబ్బుతోను, మోసాలతోను, దౌర్జన్యంతోను, నీలాపనిందలతోను, అధికారదర్పముతోను, కమ్యూనిస్టులను ఓడించి అన్నలేకుండా పారిస్తున్నారు. ఇప్పటికి విదేంద్లు అయింది. మనకు 'ఏజేండ్ల కని' పట్టింది నూటికి 90 మందిగా వున్న పేద ప్రజలందరు యేకమై తేగాని ఈ కని విరగడ కాదు.

ఏరోజు పత్రికా తిరగవేసినా కాంగ్రెస్ నాయకులూ, మంత్రులూ హైదరాబాదునుంచి ఢిల్లీకో, ఢిల్లీ నుంచి హైదరాబాదుకో అదేపనిగా తిరుగుతున్నట్లు వార్తలు కనబడుతూనే వుంటాయి. ముఠా తగవులతో పదవులకోసం పోట్లాడుకుంటున్నారు

మాస్కో ప్రకటనలోని విశేషాలు

పైగా చైనాకూ రష్యాకూ పడటం లేదని ప్రచారం చేస్తున్నారు. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో భేదాభిప్రాయాలున్నమాట నిజమే. ఆ భేదాభిప్రాయాలు ముఠా తగవులల్లో కలిసిపోయాయి. పదవుల కోసరంకాదు అవి సిద్ధాంత విభేదాలు. సామ్రాజ్యతత్వం యెలా నశిస్తుంది? అనేదానిపైన భేదాభిప్రాయాలు వచ్చినాయి. మొన్న మాస్కోలో 81 దేశాల కమ్యూనిస్టు నాయకులు కలుసుకున్నారు. సహజీవన సిద్ధాంతం సరైనదే నన్నారు. ప్రపంచంలో సామ్రాజ్యతత్వం వున్నంతవరకు యుద్ధాలు తప్పవన్నారు. ఈవాదు యుద్ధమీగనుక వస్తే అణాశక్తి సోషలిస్టుదేశాలకు

(మిగతా 2 వ పేజీలో)

కాకినాడ విద్యార్థి సంఘ అధ్యక్షుని నిరాహారదీక్ష

డిసెంబరు 21 నుండి మొదలు

కాకినాడ, డిసెంబరు 18

మూడేళ్ళ డిగ్రీకోర్సు విద్యార్థులు ఒకటోపార్టులో ఉత్తీర్ణులై రెండో పార్టులో పరీక్షకు హాజరు కావాలన్న నిబంధనను మార్చి, రెండవపార్టు పరీక్షకు హాజరుకావడానికి అవకాశం యివ్వాలనే విద్యార్థుల కోర్కెను డిసెంబరు 21 తేదీలోగా అంగీకరించని పక్షంలో నిరాహారవ్రతం కొనసాగించుటకు కాకినాడ విద్యార్థి సంఘ అధ్యక్షులు శ్రీ వెంకటాచార్యులు గారు నిశ్చయించుకున్నారు.

ఇక్కడ మూడవ రోజు కూడా సమ్మె జయప్రదంగా జరుగుతూంది ప్రతిరోజూ విద్యార్థులు పెద్దఊరేగింపు చేస్తున్నారు. పురప్రముఖులు, విద్యార్థుల తల్లిదండ్రులు సమ్మెపట్ల సానుభూతి చూపుతున్నారు. 20 వ తేదీవ అన్ని సంవత్సరపు పరీక్షలున్నా విద్యార్థుల పట్టుదల సడలలేదు.

బందరుచైర్మన్ విజ్ఞప్తి

బందరు, డిసెంబరు 18

విద్యార్థుల కోర్కెలు న్యాయమైనవి కావున విశ్వవిద్యాలయాధికారులు వాటిని వెంటనే అంగీకరించవలసిన బందరు పట్టణ పురపాలకసంఘాధ్యక్షులు శ్రీ పన్నాలకోటు సంఘారావు (వి. ఎ. బి ఎల్) గారు ఈ క్రింది ప్రకటన చేశారు.

"విద్యార్థుల సమ్మెకు త్రోవదీసిన కారణాలంతో సమంజసమైనవి. మూడవసంవత్సరము విద్యార్థులు కళాశాలలో చదివేదానికి, పరీక్షవ్రాసేదానికి ఎక్కడా సంబంధము లేకపోవుటవలన విద్యార్థులలో నిరాశ, నిస్పృహలు ప్రబలిపోయే అవకాశముంది కాబట్టి, పరిస్థితులు విషమించక ముందే అధికారులు విద్యార్థుల న్యాయమైన కోర్కెలు మన్నించి వారికి న్యాయం చేకూర్చవలసిందిగా కోరుతున్నాను."

పలుపురు శాసన సభ్యుల టెలిగ్రాం

అనంతపురం, డిసెంబరు 17

కళాశాలల విద్యార్థుల కోర్కెలను వెంటనే అంగీకరించాలని కోరుతూ శాసన మండలిలో ఉపాధ్యాయ ప్రతినిధులు శ్రీ సింగరాజు రామకృష్ణయ్య, శ్రీ పి. శ్రీరామమూర్తిగార్లు ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షునికి టెలిగ్రాం పంపించారు.

అదే విధంగా ఆంధ్రరాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్, యువజన ఫెడరేషన్‌ల తరఫున కూడా టెలిగ్రాములు పంపించ బడ్డాయి.

ఈ దిగువ పేర్కొన్న శాసన సభ్యులు, శాసనమండలి సభ్యులు సంయుక్తంగా ఒక టెలిగ్రాం పంపించారు.

శ్రీయుతులు మండిపాటి వాగిరెడ్డి, సర్వజ్ఞ వేమయ్య, ఎస్. కాశిరెడ్డి, బస్వారెడ్డి, కంకరయ్య, గుజ్జుల యల్లమందారెడ్డి, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, కెల్లంకి విశ్వేశ్వరరావు, పి మరకతం, నారపోరెడ్డి, శ్రీమతి అరుణ కమలాదేవి, శ్రీమతి మానికొండ సూర్యావతి, వై. ఈశ్వరరెడ్డి, ధర్మకర్తం, రామచంద్రారెడ్డి, గంగారామ, గురవారెడ్డి, మహమ్మద్ తహసీల్, వెంకట్రామరాజు, లక్ష్మీనర

(మిగతా 4వ పేజీలో)

పశ్చిమ జర్మనీతో పదేళ్ళ శాంతి సంధి

అడినోవర్‌కు ఉల్‌బ్రిక్ట్ ప్రతిపాదన

బెర్లిన్, డిసెంబరు 17

పశ్చిమ జర్మనీతో పదిసంవత్సరాల పాటు శాంతిసంధి చేసుకోవడానికి తాము సిద్ధంగా వున్నామని తూర్పు జర్మనీ కమ్యూనిస్టు నాయకుడు హెర్ వాల్టర్ ఉల్‌బ్రిక్ట్ అన్నారు.

సోషలిస్టు యూనిటీపార్టీ కేంద్ర కమిటీ సమావేశంలో మాట్లాడుతూ సంపూర్ణ నిరాయుధీకరణ విషయంలో లోగడ తాము చేసిన ప్రతిపాదనలను ఆయన మళ్ళీ విశదీకరించారు.

"నిరాయుధీకరణకు సంప్రదింపులు కొనసాగడానికి కొంతకాలం పడుతోంది. తటస్థంగా పశ్చిమజర్మనీలోకలేగుతున్న పైనికతత్వం శాంతికి ప్రమాదంగాపరిణమించింది. అందువల్ల పశ్చిమదేశాలవరకు శాంతిని రక్షించడానికై ఒడంబడికి కుదుర్చుకోవాలని అడినోవర్‌కు ప్రతిపాదన చేస్తున్నాము."

ఇథియోపియా

తిరుగుబాటుదారుల ప్రధాన మంత్రి అరెస్టు

డిబౌటీ(సోమాలిలాండ్) డిసెంబరు17

తిరుగుబాటు నాయకులు తమ ప్రధానిగాపేర్కొన్న రాస్ ఇమ్రూను చక్రవర్తి సైన్యాలు అరెస్టు చేశాయి. ఆయన సోవియట్ భారతి దేశాల్లో ఇథియోపియా రాయబారిగా పని చేశారు.

ఇథియోపియా రాణినీ, రాష్ట్ర యువరాజునూ, ఇథియోపియా చక్రవర్తి హెయిలీసెలాసీ కుటుంబంలోని తదితరులను సైన్యం చెరనుండి విడిపించాయనీ, వారు క్షేమంగా వున్నారనీ అడిస్ అబాబా రేడియో ప్రకటించింది.

తిరుగుబాటుదారులను రాజధాని నుండి తరిమి వేయడంలో చక్రవర్తి పట్ల భక్తి విశ్వాసాలున్న కొన్ని పోలీసుదళాలు సహాయ పడినట్లు రేడియో ప్రకటించింది. చక్రవర్తి బ్రెజిల్‌లో వుండగా గత బుధవారం తిరుగుబాటుదారులు అధికారాన్ని చేజిక్కించుకోవడానికి ప్రయత్నించారు.

జిబౌటీనుండి అడిస్ అబాబాకైపు వెళ్ళే రైళ్ళను నజరేత్ వరకు మాత్రమే వెళ్ళనిస్తున్నారు. నజరేత్ నగరం రాజధానికి 70 మైళ్ళ దూరంలోవుంది. రాజధానిలోనిసైన్యాలు దిగ్బంధం చేశాయి.

ఈలోగా ఒక కాల్పు విరమణ కనపడలేదు. ఒక తిరుగుబాటు నాయకుడు ఇదెక్కి పారిపోయాడని వార్త. తిరుగుబాటుదార్ల నాయకుల్లో ఎవరు కన్పించినా, వారిని వెంటనే అరెస్టు చేయవలసిందిగా సైన్యం కోరు అన్నీ నాస్థానాలకు విజ్ఞప్తి చేసింది.

పరిస్థితిని గూర్చి ఇథియోపియా చక్రవర్తి తన సేనానులతో మంత్రులతోనూ చర్చిస్తున్నారు ప్రజలంతా ప్రశాంతంగా వుండవలసిందిగా ఆయన నిన్న రేడియోలో విజ్ఞప్తి చేశారు.

"ధైర్యతనేని దురాశాపరులూ,

(మిగతా 4 వ పేజీలో)

కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి సమావేశం బొంబాయిలో

డిసెంబరు 27 న ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబరు 16

కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి సమావేశం ఈనెల 27 వ తేదీ నుండి బొంబాయిలో ప్రారంభమవుతుంది. చర్చనీయాంశాలలో ప్రస్తుత జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులపై చర్చకూడా ఉంటుంది.

పార్టీ కార్యవర్గ సమావేశం డిసెంబరు 25, 26 తేదీలలో జరుగుతుంది.

విరామ సమయానికి భారత జట్టుచే 44 పరుగులు

క్రికెట్ టెస్టు పోటీలో

కాన్పూరు, డిసెంబరు 18

భారత,పాకిస్తాన్ జట్టులకు ఇక్కడ జరుగుతున్న రెండవ క్రికెట్టు టెస్టు మూడవరోజు పోటీలో నేడు విరామ సమయానికి భారతదేశం 44 పరుగులు చేసింది. ఎవరూ ఔట్ కాలేదు.

పాకిస్తాన్ మొదటి ఇన్నింగ్స్‌లో 885 పరుగులు చేసింది.

అట్లాంటిక్ కూటమి సైనిక వ్యయం 6206 కోట్లడాలర్లు

పారిస్, డిసెంబరు 17

1960 లో అట్లాంటిక్ కూటమి సైనిక వ్యయం 6206 కోట్ల డాలర్లనీ ఈ కూటమి కార్యాలయంనుండి వెలువడిన ప్రకటనవల్ల తెలుస్తున్నది

ముందు సంవత్సరం అంటే 1959 లో ఈ వ్యయం 6167 కోట్ల డాలర్లు ఈ సంవత్సరం అమెరికా భరించే బడ్జెట్ 4619 కోట్లు. గత సంవత్సరం అమెరికా 4661 కోట్లు భరించింది

అమెరికా - కెనడా దేశాలు భరిస్తున్న వ్యయంలో సైనిక సహాయ కార్యక్రమ వ్యయంకూడా చేరివుంది.

అట్లాంటిక్ కూటమి సైనిక వ్యయంలో బ్రిటన్ కోట్ల పౌండు భరిస్తున్నది

శార్వరినామ సంవత్సర
పుష్య శుద్ధ పాడ్యమి ప. 3–9
మూల ఉ. 10–38

విశాలాంధ్ర

సోమవారం 19-12-60

విద్యార్థుల సమ్మె

ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అనుబంధంగావున్న కళాశాలల్లో విద్యార్థులు సమ్మె మొదలుపెట్టి నేటితో అయిదురోజులుకావస్తోంది.

మూడేళ్ల డిగ్రీకోర్సులో మొదటి పార్టు పరీక్షా ఫలితంతో నిమిత్తం లేకుండా రెండో పార్టు పరీక్షకు కూర్చోనివ్వాలనీ, ప్రీ యూనివర్సిటీ తరగతి గ్రూపులో సైన్సు సబ్జెక్టులతోపాటు మూడోదిగా అకౌంటెన్సీని అట్టి పెట్టాలనీ విద్యార్థులు రెండు కోరికలు కోరుతున్నారు.

ఈ కోరికల్లోని ఔచిత్యానౌచిత్యాలను పరిశీలించి విశ్వవిద్యాలయాధికారులు వేగిరం ఒక నిర్ణయానికివచ్చివుంటే, పబ్లిక్ పరీక్షలు దగ్గర పడుతున్న ఈ సమయంలో, ఇన్నాళ్లు, ఇంత రగడ జరక్కుండా తప్పించేవని.

కాని, ఆంధ్ర విశ్వవిద్యాలయాధికారులు సకాలంలో అట్టి విజ్ఞత ప్రదర్శించలేకపోవటం శోచనీయం.

ఒకరోజు కాదాయె; 15 వ తేదీ నుంచి వేటివరకూ, ఒక కళాశాల కాదాయె; ఇంచుమించు అన్ని కళాశాలల్లోనూ విద్యార్థులు సమ్మె చేస్తున్నారు. వారి కోరికలు న్యాయసమ్మతమైనవని ఎంతోమంది శాసనసభ్యులూ, న్యాయవాదులూ, పురపాలక సంఘాధ్యక్షులూ, ప్రముఖులూ ప్రకటిస్తున్నారు. వాటిని గురించి ఆలోచిస్తున్నామని గాని, ఫలానానాటికి తమ నిర్ణయమేదో చెబుతామని గానీ ఇంతపరకు, అధికారయుతంగా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఒక్క ప్రకటనకూడా చేయలేదు.

డిగ్రీ కోర్సులో మొదటిపార్టు ఫలితంతో నిమిత్తంలేకుండా రెండో పార్టు పరీక్షకు హాజరు కానివ్వాలన్న ప్రతిపాదనను వైస్‌ఛాన్సెలరు అంగీకరిస్తున్నారనీ, సిండికేటు సభ్యుల అనుమతికోసం జాబులు వ్రాశారనీ, 20 వ తేదీన ఉత్తరువులు జారీకానున్నవనీ తమకు తంతి వచ్చినట్లు, వైస్‌ఛాన్సలర్ తరపున వకాల్తా పుచ్చుకున్న ఏలూరు సి. ఆర్. రెడ్డి కళాశాల ప్రిన్సిపాలు గారుమాత్రం ఒక ప్రకటన చేశారు.

విద్యార్థులనూ, వారి తలిదండ్రులనూ, వారి యోగక్షేమాలు కోరే వారినీ ఎంతగనో కలవరపరుస్తున్న సమస్యపట్ల ఒక్క మాట చెప్పడానికి వైస్‌ఛాన్సెలరు పలుకే బంగారమై, ఒక ప్రిన్సిపాలు యీ సంగతి ఎందుకు చెప్పవలసి వచ్చిందో, గోటితో మీటివేసే ఇట్టిచిన్నివిషయాలపై ఇంతజాగూ, మూగనోమూ ఎందుకో ఊహించలేక పోతున్నాం.

విద్యార్థులు ఇటీవల కొన్ని నెలలనుంచీ ఈ విషయమై ఆందోళన చేస్తున్నారు. వారి సభల్లోనూ, సమావేశాల్లోనూ ఎన్నో తీర్మానాలు చేశారు. తమ యిబ్బందుల్ని గురించి పత్రికల ద్వారా చెప్పుకున్నారు. అనేక కళాశాలలనుంచి మహజర్లు కూడా పంపుకున్నారు. అయినా వైస్‌ఛాన్సెలరు నోరు మెదపలేదు.

చివరకు ఈ నెల రెండో తేదీన జరిగిన ఎకడమిక్ కౌన్సిలులో ఈ విషయం చర్చకు వచ్చినప్పుడూ ఒక కమిటీనివేసి అలోచిద్దామని తాత్సారం చేశారు తప్పితే, ఇదమిత్థంగా ఏమీ తేల్చి చెప్పలేదు.

ఇవతల, విద్యార్థుల పరిస్థితి చూద్దామా పరీక్షలకు దరఖాస్తు చేసే పుణ్యకాలం కాస్తా దాటిపోతోంది. వైస్ ఛాన్సలరులాగా వీరుకూడా నిమ్మకు నీరెత్తినట్లు కూర్చుంటే మార్చినెలలో జరిగే పరీక్షలకుప్రాప్తిపుండదు. దాంతో గత్యంతరంలేక సమ్మె మొదలుపెట్టారు.

విద్యాబోధచేసే అధ్యాపకులుగానీ, విశ్వవిద్యాలయంవారుగానీ, చివరకు తమ సాధక బాధకాలను గమనించవలసిన సంరక్షకులుగానీ సకాలంలో పట్టించుకోనపుడు, అందరికీ కనువిప్పు కలిగేటట్లు ధైర్యంగా ఆందోళన చేస్తున్న విద్యార్థుల చర్యలను హర్షించవలసిందిపోయి, తప్పులెన్నటం ఎవరికైనా సాహసమే కాగలదు.

ప్రస్తుత విద్యావిధానమే దిక్కుమాలినదనుకుంటే పరీక్షావిధానం అంతకంటె అధ్వాన్నంగా ఉన్నది. నేటి పరీక్షాపద్ధతి విద్యార్థుల విజ్ఞానానికి కొలబద్ద కాకపోగా, వారి మూలుగులను తినివేస్తున్నది. నూటికి 70 మంది, ఎన్నాళ్లున్నా ఆ పరీక్షల సుడిగుండంలో పడి కొట్టుకుంటున్నారేగాని, ఒడ్డున పడటంలేదు. ప్రధాన మంత్రి నెహ్రూ దగ్గరనుంచి ప్రతివారూ ఈ పరీక్షాపద్ధతి పనికిరాదనే వారే. కాని, వాటిని మార్చేదిక్కు మాత్రం కన్పడటం లేదు. అవి మారకపోగా, వాటిలో ఇంకా పడపోతలూ, అడ్డుగోడలూ పెట్టడం అన్యాయమని విద్యార్థుల ఆందోళన.

ఒకటో పార్టు పూర్తిచేయనిదే రెండో పార్టు పరీక్షకు కూర్చోకూడదనడం అటువంటి అడ్డుగోడ తప్ప అన్యంకాదని స్పష్టం. అంచేత విశ్వవిద్యాలయాధికారులు తక్షణం విద్యార్థులకోరిక నంగీకరిస్తూ ఉత్తరువులు జారీ చేయటం, దరఖాస్తులు తీసుకునే గడువు పెంచి యీ మార్చి పరీక్షలకే అట్టి అవకాశం కలిగించటం ధర్మం.

దీంతోపాటు పి. యు. సి. సైన్సు సబ్జెక్టులతో అకౌంటెన్సీని జతపర్చటంవల్ల తమకు గుబులుపుందన్న విద్యార్థుల కోరికను కూడా విశ్వ విద్యాలయాధికారులు అంగీకరించటం సముచితమని భావిస్తున్నాం. దాన్ని విడగొట్టినందువల్ల విద్యాబోధనలో ఒక ప్రత్యేక ప్రయోజనం కనిపించనప్పుడు, లోగడలాగే ఉంచితే తమకు సులువని విద్యార్థులు కోరుకుంటున్నప్పుడు విశ్వవిద్యాలయాధికారులు మొండికేయడం ఏమాత్రమూ మంచిదికాదు.

ఈ రెండువిషయాల్లోనూ ఆంధ్ర విశ్వవిద్యాలయాధికారులు వెనువెంటనే విజ్ఞతప్రదర్శించి, తగు ఉత్తరువులిచ్చి విద్యార్థులకు ఆందోళన లేకుండా చేస్తారని ఆశిస్తున్నాం.

కుటుంబనియంత్రణ దినోత్సవం

విజయవాడ ప్రభుత్వఆస్పత్రి ఉద్యోగుల ప్రచారం

విజయవాడ, డిసెంబరు 18

కుటుంబ నియంత్రణ దినోత్సవము స్థానిక ప్రభుత్వ కుటుంబ నియంత్రణ కేంద్రమువారు ఇచ్చట ప్రభుత్వ ఆస్పత్రిలో నేటి ఉదయం జరిపారు. ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది పట్టణ ముఖ్య వీధులలో ఊరేగింపు జరిపి, కుటుంబ నియంత్రణ అవసరాన్ని గురించి ప్రచారంచేశారు.

ఈ సందర్భంలో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి చీఫ్ మెడికల్ ఆఫీసరు డాక్టరు యం. యస్. వాసన్న పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, మాడవ పంచవర్షప్రణాళికలో ఆంధ్రప్రదేశ్‌కు, కుటుంబ నియంత్రణ ప్రచారానికి కోటి యాభైలక్షల రూపాయలు కేటాయించారని తెలియ జేశారు. ఆంధ్రలో మూడు సంచార కుటుంబ నియంత్రణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారనీ, విజయవాడలో కూడా ఇందులో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కోరామనీ చెప్పారు.

ఇప్పటి కేంద్రంలో గత రెండు సంవత్సరాలలోనూ షుమారు నూటయాభై ఆపరేషనులు చేశామని వివరించారు. వచ్చే ఇరవై అయిదు సంవత్సరాలలోనూ జనాభా పెరుగుదల నిష్పత్తిని నలభైనుండి ఇరవైకి తగ్గించాలని, ప్రణాళికా సంఘ నిర్ణయమనీ, లేకపోయినట్లయితే ఇక ముప్పయి ఏళ్ళకు మన దేశ జనాభా తొంభై కోట్లకు పెరుగుతుందన్నారు. కుటుంబ నియంత్రణ వలన ఆరోగ్యానికి ఏ విధమైన నష్టంకూడా కలగదని చెప్పారు.

కుటుంబ నియంత్రణ కేంద్రం అధికారి శ్రీమతి లక్ష్మీకాంతమ్మ, ఇతర ఉద్యోగులుకూడా యీ సమావేశంలో పాల్గొన్నారు. (వి. వి.)

క్విమోయ్‌పై చైనా కాల్పులు

తైపే, డిసెంబరు 16

18 రోజుల తరువాత మళ్ళీ చైనా తీరంలో నెలకొల్పబడిన ఫిరంగులు క్విమోయ్‌పై కాల్పులు సాగించాయి.

1962 ఎన్నికలకు కాంగ్రెసుసంరంభం

వచ్చే ఏడాది అక్టోబరుకు అభ్యరుల పట్టీని తయారు చేయాలని కార్యవర్గనిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 17

1962 లో జరగబోయే సాధారణ ఎన్నికలకై కాంగ్రెస్‌పార్టీ యంత్రాన్ని సన్నద్ధం చేయడంకోసం కాంగ్రెసు కార్యవర్గం కార్యక్రమాలకు సంబంధించిన నిర్ణయాలుచేసింది. అందులో అభ్యర్థులను ఎంచుకొనడం కూడ చేరివుంది.

భావనగర్ మహాసభ సన్నాహాల నిమిత్తం యీ కార్యవర్గం నేటి నుండి రెండు రోజులు సమావేశమవుతుంది. రాబోయేఎన్నికలలో ప్రకటించబోయే ప్రణాళిక సూత్రాలను గురించి కూడ స్థూలంగా చర్చలు సాగించారు. రేపు దీనిపై మరింత వివరంగా చర్చలు సాగుతాయి.

"సలైన రకం అభ్యర్థులను" ఎంచుకొనడంపై సలహా యివ్వడానికి శ్రీయుతులు జగజీవన్ రామ్, యు. ఎన్. ఢేబర్, లాల్ బహదూర్ శాస్త్రితో కూడిన ఒక ఉపసంఘాన్ని నియమించారు.

ఇప్పటి సభ్యులలో సగంమందినీ, కొత్తవారిలో 3 వ వంతునూ ఎంచుకొనడం వచ్చే సెప్టెంబరుకు పూర్తి కావాలనీ, అక్టోబరునాటికి అంతిమ పట్టిక తయారుకావాలనీ తాత్కాలిక నిర్ణయం చేశారు.

రాయపూర్ ఎ. ఐ. సి. సి. సమావేశంలో కాంగ్రెసు కేంద్ర ఎన్నికల సంఘానికి జరిగిన ఎన్నికలలో ఐదు స్థానాలలో నాల్గు స్థానాలకు ఎన్నికలు పూర్తిఅయ్యాయి' విదర్భస్థానం విషయంలో శ్రీ అతులుఘోష్ (పశ్చిమ బెంగాలు), శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుకు మధ్య పోటీజరిగి, సరిసమానంగా ఓట్లు వచ్చినందున ఫలితం తేలకపోయింది.

నేటి నిర్ణయంప్రకారం భావనగర్ మహాసభలో తిరిగి వీరిరువురిమధ్య ఎన్నికపెడతారు.

ఇకను అప్పుడుకూడ ఫలితం తేలకపోతే ఇంకొకసారి పోటీజరిపి, సాధారణ మెజారిటీ ప్రకారం నిర్ణయిస్తారు.

నేటి సమావేశంలో భావనగర్ మహాసభలో తీర్మానాలుగా రాబోయే విషయాలను గురించి సమాలోచించారు.

అంతర్జాతీయ వ్యవహారాల విషయంపై చర్చను భావనగర్‌లో జనవరి 2వ తేదీన జరుగబోయే యీ కార్యవర్గ సమావేశానికి వాయిదా వేశారు. ఆ సమావేశంలోనే మహాసభలో ప్రవేశపెట్టే తీర్మానాలను రూపొందించనున్నారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీకి అఖిలభారత కాంగ్రెసు సంఘంలో 15 స్థానాలకు ఎన్నుకొనడానికీ రాష్ట్ర కాంగ్రెసు సంఘాలలో ఆయా రాష్ట్రాల శాసనసభ పార్టీలనుండి 5 శాతం వరకుగాని, 15 మందికి మించకుండాగాని ఎన్నుకొనడానికీ అంగీకరించారు.

భావనగర్ మహాసభలో జరిగే అఖిలభారత కాంగ్రెసు సంఘ సమావేశంలో కాంగ్రెసు కార్యవర్గంలో ఏడుగురినిసాధారణమెజారిటీపై ఎన్నుకోవాలనికూడ నిర్ణయంచేశారు.

వజ్రోత్సవం

వచ్చే ఏడాది ఫిబ్రవరిలో భారత జాతీయ కాంగ్రెసుకు 75 ఏండ్లు నిండుతాయి. దీనిని పురస్కరించుకొని ఒక వజ్రోత్సవం జరపాలని నిశ్చయించారు.

ప్రాంతీయ భాషలో విద్యాబోధన

రాజ్యసభలో అనధికార తీర్మానంపై చర్చ

న్యూఢిల్లీ, డిసెంబరు 16

యూనివర్సిటీలలో క్రమంగా ప్రాంతీయ భాషలలో విద్యాబోధన జరగాలన్నదే జాతీయ విధానమనీ, ఈ జాతీయ విధానానికి విరుద్ధంగా యూనివర్సిటీలు పోవనితామ భావిస్తున్నట్లూ విద్యామంత్రి డాక్టర్ శ్రీ మాలి నేడు రాజ్యసభలో మాట్లాడుతూ అన్నారు.

ఒక అనధికార తీర్మానంపై జరిగిన చర్చలో డాక్టర్ శ్రీ మాలి మాట్లాడుతూ, ప్రాంతీయ భాషలకు ప్రోత్సాహం కల్గించినప్పటికీ ఇంగ్లీషు ప్రమాణాలు పడిపోకుండా చూడాలని అన్నారు.

ప్రామాణికమైన పాఠ్య పుస్తకాలన్నింటినీ హిందీలోకి అనువదించడానికి ఒక నిపుణుల 'కమిటీ'ని నియమించాలని రాజ్యసభలో నేడు ఒక అనధికార తీర్మానం ప్రతిపాదించబడింది.

ఈతీర్మానంపై చర్చలో సాంస్కృతిక వ్యవహారాలమంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ మాట్లాడుతూ "ఈ అనువాదాలు చురుకుగా సాగడానికి ఇదివరకే తగు చర్యలుతీసుకున్నారనిఅన్నారు. రెండవ ప్రణాళికా కాలంలో రు. 20 లక్షలు ఇందుకు కేటాయించడమైనదనీ, తృతీయ ప్రణాళికా కాలంలో ఒక కోటిన్నర కేటాయించబడిందనీ తెలిపారు. పాఠ్య పుస్తకాల అనువాదం ఏమంత కష్టమైన పని కాదనీ, పాఠ్య పుస్తకాలను ఏ ప్రాంతీయ భాషలోనికి అనువదించడానికి ఇంగ్లీషు ప్రమాణాలు పడిపోకుండా చూడాలని అన్నారు.

"బి. ఏ. పట్టా పొందిన ప్రతి ఒక్కరూ విదేశ భాషలనుండి కనీసం ఒక్క పుస్తకంచొప్పునైనా అనువాదం చేస్తే తమ తమ భాషలకు ఎంతో సాహిత్య సంపద చేకూర్చిన వారై ఉంటేవా"రని అన్నారు.

"హిందీ భాషాభివృద్ధికి ద్వితీయ ప్రణాళికలో 40 లక్షలు కేటాయిస్తే మూడవ ప్రణాళికలో మూడుకోట్లు కేటాయించారనీ, ప్రాంతీయ భాషల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వాలే తగుశ్రద్ధ తీసుకోవాలనీ అన్నారు.

కాంగోపై భారతదేశ తీర్మానానికి అమెరికా వ్యతిరేకత

ఐరాస సర్వసభ్య సమావేశంలో చర్చలు

ఐరాస, డిసెంబరు 17

కాంగోలో రాజకీయ ఖైదీలను విడుదలచేసి, మొబుటూ సైనికులను నిరాయుధుల్ని చేయాలని భారత, యుగోస్లావియా మొదలగు దేశాలు ప్రతిపాదించిన తీర్మానాన్ని అమెరికా ప్రతినిధి వర్డ్స్‌వర్త్ వ్యతిరేకిస్తూ ప్రసంగించారు.

కాంగో సమస్యపై ఐరాస సర్వసభ్య సమావేశంలో వర్డ్స్‌వర్త్ మాట్లాడుతూ ఐరాసకాంగో అంతఃకలహాలలో జోక్యం కలిగించుకోరాదన్నారు. ఒకానొక రాజ్యమూ, లేక రాజ్యాలకూటమీ కొత్తరకం సామ్రాజ్యం నిర్మించాలని చూస్తున్నారని ఆరోపిస్తూ వాటికలలో ఐరాస పడరాదన్నారు.

కాంగోలో దురాక్రమణదారులతో ఐరాస సహకరిస్తున్నారని అల్బేనియా ప్రతినిధి విమర్శించారు.

స్వీడిష్ ప్రతినిధి ఇలా అన్నారు:

"ఏ తీర్మానంపైనకూడా ఓటు తీసుకోకుండా చర్చలను ముగించడమే ఇప్పుడన్నిటికన్న ఉత్తమమైన మార్గం. అయినప్పటికి చర్చల్ల ఉపయోగమే వుంటుంది. ఎందుకంటే అంతమంది ప్రతినిధులూ తమ అభిప్రాయాలు వ్యక్తంచేసే అవకాశం కలుగుతుంది. అందరికీ ఆమోదకరమయిన తీర్మానం వస్తే దాన్ని స్వీడన్ బలపరుస్తుంది.'

ఇండోనేషియా ప్రతినిధి మాట్లాడుతూ, కాంగోలో 'విదేశీయుల జోక్యం ఇంకా ఆగలేదనీ, అక్కడ అంతా అరాజకంగా అల్లకల్లోలంగా వున్నదనీ అన్నారు. ఐరాస తక్షణమే క్రింది చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. ఒకటి బలసరాజ్యాల వారి జోక్యానికీ కుట్రలకు స్వస్తిచెప్పడం. రెండవది కాంగోలో రాజకీయ ఖైదీలను విడుదల చేయించడం. ఇది చేస్తే, కాంగో జాతీయసైన్యమని చెప్పబడుతున్న కాడీ మూకల్ని రాజకీయ రంగంనుండి తొలగించడానికి వీలు కలుగుంది. మూడవది కాంగో పునరుద్ధరణ. కాబట్టి తాము ప్రతిపాదించిన తీర్మానమొక్కటే పరిష్కార మార్గమని అన్నారు.

బ్రిటన్ ప్రతినిధి ప్రసంగం

బ్రిటన్ ప్రతినిధి తమ ప్రసంగంలో ఇటీవల స్టాన్లీవిల్లీలోఏర్పడిన లుముంబా అనుకూల ప్రభుత్వంపై దాడి సాగించారు. ఈ ప్రభుత్వం చట్టబద్ధమైనది కాదన్నారు.

బల్గేరియా ప్రతినిధి మాట్లాడుతూ ఈ చిక్కులన్నిటికీ ప్రధాన కారణభూతుడు హామర్షెల్డు అని అన్నారు. కాంగో రిపబ్లిక్‌ను లాంగదీసుకోవాలనే వారితో హామర్షెల్డ్ పరికయ్యారని విమర్శించారు.

కాంగోలో హామర్షెల్డ్ పాత్ర చూచినతరువాత అతనికి నిరంకుశాధికారాలు ఇవ్వాలని హాండురాస్ ప్రతినిధి ఒక కొత్త తీర్మానం తీసుకొని రావడం విచిత్రంగా వుందన్నారు. తోడేలుకు మరింత చక్కగా తోడ్పడడానికే ఇది దారితీస్తుందనీ, ఇందువల్ల కాంగో పరిస్థితి మరింక క్లిష్టమవుతుందనీ హెచ్చరించారు.

హామర్షెల్డ్ వాదం

చర్చకు సమాధానం చెప్పుతూ ప్రధాన కార్యదర్శి హామర్షెల్డ్ సోవియట్ యూనియన్‌పై విరుచుకుపడ్డారు.

కాంగోలో బెల్జియనుల రక్షణకు ఐరాస సైనికులను ఉపయోగించితక్షణ చర్యలు తీసుకొన్న ఐరాస ప్రధాన కార్యదర్శి, పాట్రిస్ లుముంబా అరెస్టయినప్పుడు ఎందుకు మిన్నకున్నాడని జోరుచేసిన విమర్శకు జవాబు చెపుతూ హామర్షెల్డ్ ఇలా అన్నారు.

"సోవియట్ యూనియన్ ప్రదర్శిస్తున్న ఈ తల్లక్రిందుల జాత్యాహంకారాన్ని (తెల్లవారంటే, ఉన్నేత్త నల్లవారంటే అభిమానం-సం) ఐరాస సభ్యులు జాగ్రత్తగా కనిపెట్టి వుండాలి." అన్నారు.

మొబుటూ సైనికుల్ని నిరాయుధం చేసి కర్నల్ మొబుటూకు తగిన బుద్ధి చెప్పడానికి ఐరాసకు అధికారమున్నదని భారత రక్షణ మంత్రి శ్రీ మీనన్ చేసిన వాదనకు హామర్‌షెల్డ్ ఇలా సమాధానమిచ్చారు.

"భద్రతా సంఘం కాని సర్వసభ్య సమావేశం కాని సైనిక చర్యలు తీసుకోవడానికి నాకు అనుమతి ఇచ్చిందేమో ఆలోచించుకో వలసిందిగా కోరుతున్నాను.

ఐరాస సేనలు కాంగోలో ఎవరి సైనిక దళాలపైనా దాడి చేయడానికి అవకాశంలేదు. స్టాన్లీవిల్లీలో ప్రజల్లో ఒక వర్గానికి ప్రమాదమేర్పడింది. ఫలానానాటి వున్న ఇళ్ళలో గనుక మీరు చేరితే అక్కడ మీ ఇళ్ళకు రక్షణ ఇస్తామని వారికి హామీ ఇచ్చాము. వారా ఇళ్ళు చేరుకోగానే మేము వాగ్దానం చేసినట్లుగా రక్షణ ఇచ్చాము.

ఘనా రాయబారి కార్యాలయం విషయంలో ఇదే చేశాము. పాట్రిస్ లుముంబా ఐరాస రక్షణ కోరినప్పుడూ ఇదే చేశాము. "మీ ఇంట్లో వుంటే రక్షణ ఇస్తాం. కాని మరెక్కడ వున్నా రక్షణ ఇవ్వడానికి వీలులేదు" అని చెప్పాము ఆయనతో. ఆయన ఇల్లువిడిచి వెళ్ళారు. ఎక్కడ వుండేది మాకు తెలియదు. ఆయన్ను అరెస్టు చేశారు. అప్పుడు ఐరాస సేనలు చర్యతీసుకోవడమంటే అక్కడ ఇతర సైన్యాలతో తలపడడమే అవుతుంది."

కామిటాటూపై అరెస్టు వారంటు

కసవూబూ చర్య

లియోపాల్డ్‌విల్లీ, డిసెంబరు 17

లుముంబాను మొదటినుండి గట్టిగా బలపరుస్తున్నవారిలో ఒకరైన కామిటాటూపై కసవూబు అరెస్టు వారంటు జారీచేశారు. కమిటాటూ లియోపాల్డ్‌విల్లీ రాష్ట్ర అధ్యక్షుడుకూడా.

ఇప్పటికే మొబుటూ-సకవూబూలు కలిసి లుముంబా అనుచరులను, అనేక ఇతర రాజకీయ నాయకులను అరెస్టుచేసి జైలులో బంధించారు. ఐరాసవారి మధ్యవర్తి సంఘం యిక్కడికి వచ్చినప్పుడు ఆ సంఘ సభ్యులకు 'వీరినెళ్ళరినీ' చూడ నివ్వరట.

కాటంగా, స్టాన్లీవిల్లీ రాష్ట్రాలు తనకు ఎదురు తిరిగాయి కాబట్టి ఈ క్వార్టార్, కి పూర్వరాష్ట్రాలపైనా హామర్షెల్డ్ గట్టుకోవాలని కసవూబూప్రయత్నిస్తున్నారు. అందుకై ఆయన ఈ రాష్ట్రాలలో పర్యటన చేయాలని వున్నారు.

కేరళ తృతీయ ప్రణాళికకు డబ్బు

ఎక్కువగా కేటాయించాలని శ్రీ నంబూద్రిపాద్

త్రివేంద్రం, డిసెంబరు 17

తృతీయ ప్రణాళికలో కేరళ రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికపై రావలసినంత డబ్బు కేటాయించారా లేదా అనేది చూడటం ముఖ్యమని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ నంబూద్రిపాద్ నేడు శాసనసభలో తృతీయ ప్రణాళికపై చర్చ సందర్భంలో అన్నారు.

మనం కోరినంత కేటాయించారా? లేదా? అనేది ముఖ్యంకాదు. జనాభా ప్రాతిపదికపై మనకు రావలసినంత డబ్బు కేటాయించారా? లేదా? అనేదే ముఖ్యం. తృతీయ ప్రణాళికలో కనీసం 289 కోట్ల రూపాయలైనా కేటాయించక పోతే భారతదేశంలోని ఇతర రాష్ట్రాల స్థాయిని కేరళ అందుకోలేదనే నిర్ణయానికి రాష్ట్ర ప్రణాళికా సలహా సంఘం వచ్చింది. ప్రథమ ప్రణాళికలో జనాభా ప్రాతిపదికపై రావలసిన డబ్బులో నూటికి 51వంతులు మాత్రమే తిరువాన్కూరు-కొచ్చిన్‌కు వచ్చింది. తృతీయప్రణాళికలో కేరళకు రావలసినడబ్బులో నూటికి 49వంతులు మాత్రమే వచ్చింది. తృతీయ ప్రణాళికలో కేరళ రాష్ట్రం కోరుతున్నది ఎక్కువే మీ శాదు. మన కోర్కె న్యాయమైనది. సమంజసమైనది. కేంద్రంనుండి ఈ మొత్తాన్ని రాబట్టుకోవడం కష్టమని ప్రభుత్వం అనుకుంటే, దీనిని సాధించడానికి ప్రభుత్వంతో మాపార్టీ సహకరిస్తుంది అని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

కేరళ రాష్ట్రానికి 170 కోట్ల రూపాయలు కేటాయించారంటే, ఇది గర్వకారణమైన విషయమేమీ కాదని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ రామకృష్ణన్, శ్రీ కే. కృష్ణన్, శ్రీ పి. సి. రాఘవన్ నాయర్లు అన్నారు.

రాజధానిలో సోవియట్ చలన చిత్రోత్సవం

న్యూఢిల్లీ, డిసెంబరు 17

ఐదురోజులు నడిచే సోవియట్ చలన చిత్రోత్సవం నేడిక్కడ ఆరంభమైంది. దీనికి శ్రీ బెజవాడ గోపాల రెడ్డి ప్రారంభోత్సవం జరిపారు.

తీర్మానానికి అమెరికా వ్యతిరేకత

ఐరాస, డిసెంబరు 17

కాంగోపైభారతదేశం, తదితరతటస్థ దేశాలు ప్రతిపాదించిన తీర్మానానికి అమెరికా వ్యతిరేకంగా వోటుచేస్తుందని అమెరికా ప్రతినిధివర్గానికి సన్నిహితంగాఉండే వర్గాలు సూచించాయి.

ఆస్ట్రియావైద్యులవిడుదల

ఐరాస సైనికులకు, మొబుటూ సైనికులకు హోరాహోరి యుద్ధం

లియోపాల్డ్‌విల్లీ, డిసెంబరు 17

కివూరాష్ట్రి రాజధాని బుకావూ పట్టణంలో ఐరాస సైనికులకు మొబుటూ సైనిక మూకకు మధ్య హోరాహోరి పోరాటం జరిగి, ఐరాస సైన్యంలోని సైజ్‌రియా దళ సభ్యులొకరు, పదిమంది మొబుటూ సైనికులూ చనిపోయారు. మరో పదిమంది మొబుటూసైనికులకు గాయాలు తగిలాయి.

ఆ తరువాత మొబుటూ దళాలు ఆస్ట్రియా వైద్యులను విడుదలచేశారు.

ఐరాసదళం బుకావూలోని ఐరాస ఆస్పత్రి రక్షణకూ, మొబుటూ సైనికులు అరెస్టుచేసిన 50 మంది ఆస్ట్రియా వైద్యులను విడిపించడానికీ అక్కడకు వెళ్లింది.

మొబుటూ సైనికమూకలు మరుతుపాకులతో నిన్న ఈ ఆస్పత్రిపై దాడిచేసి ఆస్ట్రియా వైద్యులను ఒక నర్సును అరెస్టు చేశారు.

నేడు జరిగిన ఘర్షణలో ఒక బ్రిటిష్ అధికారికికూడ గాయాలు తగిలాయి. మరో ఇద్దరికి తీవ్రమైన గాయాలు తగిలాయి.

మొబుటూ సైనికులు బలప్రయోగం చేస్తే ఎదిరించవలసిందిగా ఐరాస అధికారులు ఉత్తర్వు లిచ్చారు.

సైజ్‌రియా దళంలో ఖండమందే వున్నారు. కాని మొబుటూ సైనికుల వద్ద పెద్ద మరతుపాకు లుండడమేకాక వారి సంఖ్యాబలంకూడ ఎక్కువ. ఈ హోరాహోరీ పోరాటం చీకటి పడిన తరువాతకూడా సాగింది. తరువాత కొంతసేపటికి మొబుటూ సైనికులు పోరు ఆపివేయవలసిందిగా కోరి, తాము ఖైదుచేసిన ఆస్ట్రియా వైద్యులను విడుదలచేశారు.

కేరళ విద్యాబిల్లులో సవరణలు

సెలెక్టుకమిటీ నివేదిక శాసనసభకు సమర్పణ

త్రివేంద్రం, డిసెంబరు 17

స్కూలుమేనేజరు తనకింద పనిచేస్తున్న టీచరును సస్పెండ్‌చేసే కాలాన్ని ఒక నెలనుండి పదిహేను రోజులకు తగ్గిస్తూ, కేరళ విద్యాబిల్లులో చేర్పులు మార్పులకోసం నియమింపబడిన సెలెక్టు కమిటీ ఒక సవరణ చేసింది.

ఈ కమిటీ తన నివేదికను నేడు శాసనసభకు సమర్పించింది. కమిటీలోని ముగ్గురు కమ్యూనిస్టు సభ్యులు నివేదికకు "డిసెంట్ నోట్" జతపరిచారు. బిల్లులోని 11 వ సెక్షన్ విషయంలో మెజారిటీ దృక్పథంతో తాము ఏకీభవించలేదని తెలిపారు. ప్రయివేట్ స్కూళ్లలోను, ప్రభుత్వ స్కూళ్లలోను నియామకానికి టీచర్ల జాబితా పబ్లిక్ సర్వీస్ కమిషన్‌చేత తయారు చేయించాలని నూచించారు. ఎయిడెడ్ స్కూలు టీచర్లకు సౌకర్యాలు కల్గిస్తున్న 12 వ సెక్షన్‌ను అట్టిపెట్టాలని కోరారు.

ఉర్దూ ముషాయిరా

బొంబాయి, డిసెంబరు 17

దేశం నలుమూలల నుండి ఉర్దూ కవులు డిసెంబరు 19 వ తేదీన ఇక్కడ ఆలిండియా రేడియో స్టేషన్ ఆధ్వర్యాన ముషాయిరాలో పాల్గొంటారు. మహారాష్ట్ర మంత్రి శ్రీ కాజీ అధ్యక్షత వహిస్తారు.

స్టాన్లీవిల్లీప్రభుత్వానికి శ్రీ నెహ్రూ సహకారం

అర్థించేందుకు పోలీసుదళాధిపతి భారతదేశాగమనం

కైరోబీ, డిసెంబరు 17

కాంగో ప్రధాని లుముంబా ప్రభుత్వానికి భారతప్రధాని నెహ్రూ సహకారం పొందేందుకు స్టాన్లీవిల్లీ పోలీసు దళాధిపతి జెన్నార్డ్ సలామూ భారతదేశానికి బయలు దేరారు.

ప్రస్తుతం కాంగో చట్టబద్ధ ప్రభుత్వం ఆంథోని గిజెంగా నాయకత్వాన స్టాన్లీవిల్లీలోవుంటున్న విషయం పాఠకులకు విదితమే.

సలామూతో మరో ఇద్దరు ప్రముఖ వ్యక్తులు కూడా వున్నారు. వీరు భారతీయ విమానంలో కైరోబీ నుండి బొంబాయికి వస్తున్నారు.

భారతదేశం సందర్శించిన తర్వాత వీరు కైరో, సోమాలియా, ఇథియోపియాలకు స్టాన్లీవిల్లీ ప్రభుత్వానికి అండగా వుండమని కోరేందుకు వెళ్తారు.

నాగా తిరుగుబాటుదారులు ట్యాన్ సాంగ్ ప్రాంతంలో ఒకరిని చంపి, మూడు తుపాకులు ఎత్తుకొనిపోయారు.

శ్రీ బసవ పున్నయ్య ప్రసంగం

(1వ పేజీ తరువాయి)

యేర్పడిందన్నారు. ఇదివరకైతే యిట్టి శక్తిలేదు. ఇప్పుడో సామ్రాజ్య దేశాలకంటే అధికశక్తికలిగిన దేశాలుగా సోషలిస్టు దేశాలున్నాయి. యుద్ధము రాకుండా చేయవచ్చును. కాని, ఒకవేళ సామ్రాజ్య వాద దేశాలే గనుక యుద్ధం తెస్తే దాన్ని అణచడానికి తయారుగావుండాలి. ఇదే విషయాన్ని మాస్కో ప్రకటన తెలియజేస్తోంది.

పెట్టుబడిదారీ పత్రికలు యిదేదో లాలూచీ ప్రకటన అనీ, భేదాభిప్రాయాలు అలాగే వున్నాయనీ ప్రచారం చేస్తున్నాయి. అదంతా కమ్యూనిస్టులపై చేసే దుష్ప్రచారం. దాన్ని ఎవ్వరూ నమ్మకూడదు.

ఈ 13 యేండ్ల కాంగ్రెసు పరిపాలనలో జమీందార్లను రద్దు చేస్తూ నష్ట పరిహారం పేరిట రూ 600 కోట్లు ధారబోస్తున్నారు. నైజాం నవాబుకు ఏటేటా రూ.50ల క్షలు యిస్తున్నారు. అష్టుల పేరిట ఇతరదేశాలకు అరవై డెబ్బై కోట్లు కట్టబెట్టారు. వడ్డీక్రిందే ఏడాదికి నూరు కోట్లు చెల్లిస్తున్నారు. వేయి కోట్లు పెట్టి అమెరికా నుండి ఆహార ధాన్యాలు దిగుమతి చేశారు. స్రాబెర్రీల కోసం వెయ్యి కోట్లు ఖర్చు పెట్టినా యేటా నూరుకోట్ల రూపాయలు పెట్టి ఆహార ధాన్య

కోరింత దగ్గు అనే కక్కాయ దగ్గురు

స్టాకువారి కొంగమాచ్చు మందు ప్రాణదాన మిచ్చును పిల్లలకు సంతవింత కోరింత దగ్గుకు విరసాయమయిన మందు 8 అమావాళ్యలు పోవలయునని యే హ ర వ ధ్రి 8 రోజులలో రవ్వక గుణమిచ్చును ఆంధ్రలో అన్ని మందులషాపులలో దొరకును

జి. ఎస్. స్టియర్స్ & కో., మద్రాసు - 1

రేడియో

మంగళవారం, డిసెంబరు 20

ఈ 1882 మార్గశిర 29

విజయవాడ

357.1 మీ [840 కిలోసై]

ఉదయం: 6-30 సుప్రభాతం, ప్రసార విశేషాలు, తిరుప్పావై: ఎమ్. బాలమురళీకృష్ణ, పప్పపది: ఎమ్. గోపాలరత్నం, 6-40 భక్తిరంజని: సంప్రదాయ కీర్తనలు; 7-0 తె. వా, 7-15 కిష్టు బ్రహ్మయ్యశాస్త్రి వయొలిన్, 7-45 సంగీత శిక్షణ, 8-0 అం. వా, 8-15 హిం. వా, మధ్యాహ్నము: 12-30 క్రమబద్ధ [నాటిక] రచన. శ. యల్. నరసింహారావు, వింతలు-విశేషాలు, సినిగీతి (హైం. 8), 1-0 నేరంటము [స్త్రీలకు], 1-30 లలితసంగీతం, 1-50 తె. వా; 2-30 ఎస్. పి. వసంతలోకిలం, 2-45 ఉన్నత పాఠశాలలకు (హైం. 8), సాయంత్రం. 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాం. వా, 6-15 గ్రామస్థులకు, 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 వీణాలహరి సాహిత్యనందిని. దీపాల పిచ్చయ్యశాస్త్రి, ఎమ్. అమ్మాయమ్మ, 7-45 బొమ్మరిల్లు పాటలు, 8-0 కిష్టు బ్రహ్మయ్యశాస్త్రి వయొలిన్, 8-30 కిల్పలత - స్త్రీలకు కోరిన పాటలు, 9-0 అం. వా, 9-15 పునశ్చరణ - సంగీత శిక్షణలో చెప్పిన కీర్తనలు; 9-30 హరిత (హైం. వి. 8), 10-30 వాతావరణ సూచన; ప్రసార సమాప్తి

హైద్రాబాద్ (ఎ)

405.4 మీ [740 కిలోసై]

ఉదయం: 6-30 సుప్రభాత్ అండాల్ తిరుప్పావై, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని; 7-0 తె. వా, 7-15 వయొలిన్ (వి. 8); 7-45 సంగీత శిక్షణ, 8-0 అం. వా, 8-15 హిం. వా, 8-30 విఠల్ రావ్ యెల్లప్పా జాదవ్ క్లారినెట్ [అహీర్ భైరవి], 10-35 క్రికెట్ కామెంట్రీ [ఆంగ్లం], మధ్యాహ్నము. 12-30 కార్మికులకు, 1-0 విఠల్ రావ్ యెల్లప్పా జాదవ్: క్లారినెట్, కుర్ట్ పారింగ్, 1-15 ఇ. సులోచనాదేవి. భజన్, 1-30 వాద్యగోష్ఠి, 1-50 తె. వా; 2-0 విఠల్ రావ్ యెల్లప్పా జాదవ్. క్లారినెట్, 2-10 ఉ. వా, 2-30 ఉర్దూ ఉన్నత పాఠశాలలకు, 2-50 క్రికెట్ కామెంట్రీ [కంటిన్యూడ్, ఆంగ్లం], 3-45 ఉ. పాఠశాలలకు, 4-15 క్రికెట్ కామెంట్రీ [ఆంగ్లం], సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాం. వా; 6-15 కన్నడ శ్రోతలకు, 7-0 తె. వా, 7-15 మరాఠీ శ్రోతలకు - సుగమ సంగీత్, 7-30 సాహిత్యనందిని (వి. 8), 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు [ఉర్దూ], 7-50 హిందీ ప్రసంగం, 8-0 శ్రోతలు కోరిన పాటలు, 8-30 లక్ష్మీశంకర్. తుమ్రీ, 8-45 విఠల్ రావ్ యెల్లప్పా జాదవ్: క్లారినెట్ మరుబిహాగ్, 9-0 అం. వా, 9-15 ఉ. వా, 9-30 మార్కండేశ్వరరావు వయొలిన్, 10-0 లక్ష్మీ శంకర్ ఖయాల్ పూరియాకల్యాణ్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ (బి)

49.02 మీ [6120 కిలోసై]

ఉదయం: 6-30 సుప్రభాత్ అండాల్ తిరుప్పావై, కార్యక్రమ వివరణ.

30.86 మీ [9720 కిలోసై]

మధ్యాహ్నం: 12-30 హైం. ఎ. కలె, 2-10 వయొలిన్ నిలయ విద్యాంసుడు, 2-20 ఎస్. ఎస్ రాజు, 2-50 హైం. ఎ. కలె, 3-45 హైం. ఎ. కలె, 4-15 హైం. ఎ. కలె.

60.12 మీ [4990 కిలోసై]

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు, 6-15 గ్రామస్థులకు, 7-0 తె. వా, 7-15 గ్రామస్థులకు, 7-30 హైం. ఎ. కలె; 7-45 శాస్త్రీయ సంగీత్, 8-0 హైం. ఎ. కలె, 9-15 నాదస్వరం, 9-30 హరికథా కాలక్షేపం, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

211.8 మీ [1420 కిలోసై]

ఉదయం: 6-55 మంగళగానం, 7-0 తె. వా, 7-15 సంగీతమంజరి, 7-30 మద్రాస్ ఎకలె, 8-0 అం. వా.

211.8 మీ [1420 కిలోసై]

మధ్యాహ్నం. 12-0 కార్మికులకు [తమిళం], 1-0 కదంబం, 1-30 అం. వా; 1-40 గానమంజరి, 1-50 తె. వా, 2-0 మధురగీతం.

211.8 మీ [1420 కిలోసై]

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం), 6-0 అం. వా, 6-5 మ. ఎ. కలె, 6-15 కార్యక్రమ వివరణ [తమిళం]; 6-20 నీలా రామమూర్తి; 7-0 తె. వా; 7-15 గోటువాద్యం. నిలయ విద్వాంసుడు, 7-30 తమిళప్రసంగం; 7-45 మద్రాస్ ఎ కలె; 9-0 అం. వా; 9-15 తమిళనాటిక, 9-30 రూపకం, 9-45 సంస్కృత సంగీత, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

దాదా & కో,
88, సైదాపేట నాయకీపేట, మద్రాసు-3

బహుముఖపన్ను పద్ధతి వెంటనే రద్దుకావాలి

గుంటూరుజిల్లా అఖిలపక్ష సంఘ తీర్మానం

తెనాలి, డిసెంబరు 16

"వాణిజ్య పన్నుల విధానంలో అనేక లోపాలు వున్నవి పన్నుల భారంకంటే బాధల భారమే ఎక్కువగావున్నది. కాబట్టి బహుముఖ పన్నుల విధానాన్ని వెంటనే రద్దుచేసి కేంద్ర ప్రభుత్వం కానీ, రాష్ట్ర ప్రభుత్వంకానీ వస్తువులమీద ఏకముఖ పన్నువిధానము (సింగిల్ పాయింటు టాక్సుసిస్టం)ను అమలుపర్చాలని కోరుతూ గుంటూరుజిల్లా అఖిల పక్ష సంఘ సభలో తీర్మానించారు.

పక్షకులను ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను గురించి చర్చించుటకుగాను, గుంటూరుజిల్లా అఖిలపక్ష సంఘం తెనాలి గెయిటీథియేటరులో నిన్న సమావేశమైంది. సభకు శ్రీ సంకా వెంకటేశ్వర్లుగారధ్యక్షత వహించారు.

సంఘ కార్యదర్శి శ్రీ రోశయ్య మెట్రిక్ తూకముల అమలు గురించి ప్రస్తావించి ఇలా అన్నారు:

"మెట్రిక్ తూకం రాళ్ళ కొరత గురించి సెప్టెంబరులో రాష్ట్రప్రభుత్వమునకు ఎన్నో పర్యాయములు మనవి చేసుకొన్నాము. ఉత్తర్వు రూపంలో కాకపోయినా ఈ డిసెంబరు 31 వరకు దీన్ని కఠినముగా అమలు జరుపకుండుటకు అంగీకరించారు. కాని జనవరి 1 నుండి కాస్తవాన్ని కఠినంగా అమలు పరచుటకు ప్రభుత్వం యత్నిస్తున్నది. ఈ మూడు నెలల్లో ప్రభుత్వం రాళ్ళ సరఫరాగురించి ఏవిధమైన తీసుకొనలేదనే చెప్పాలి కనుక ఏమైనా పక్షకులందరూ జాగరూకులై జనవరి 1నుండి కొత్త తూకాలను వాడేందుకు సిద్ధం కావటం తప్ప గత్యంతరంలేదు"

తెనాలి హోటల్ పక్షకులసంఘ కార్యదర్శి శ్రీ కొత్తమాసు సుబ్రహ్మణ్యంగారు హైద్రాబాద్‌లో ఇటీవల ఆహారపదార్థముల కల్తీ నిరోధకం గురించి జరిగిన అఖిలభారత సదస్సు విశేషాలను తెలిపారు.

గుంటూరు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి అధ్యక్షులు శ్రీ కాశారి గురుమూర్తి, శ్రీ అంబటి రాములు, శ్రీ కోళ్ళ పూడి జ్వాలారావు, శ్రీ కె. వి. గంగాధరరావు, శ్రీ ముక్కల వెంకటేశ్వర్లు గార్లుకూడా వారివారి వ్యాపారములకు సంబంధించిన సమస్యలను గూర్చి మాట్లాడారు.

సభలో యింకా ఈక్రింది తీర్మానాలను ఆమోదించారు.

ఆంధ్రప్రదేశ్‌లో హోటల్ వ్యాపారం సంపూర్ణంగా వ్యక్తుల చేతుల్లో ఉంది. ప్రభుత్వంనుండి ఏవిధమైన సహకారంలేదు. పైగా హోటల్ పాలుసరి వ్యాపారమును, ఏదో ఒకరోజు, ఒక గంట అమ్మకం ఆధారంగా నిర్ణయించుట ధర్మవిరుద్ధం. ఈ విధానాలకు ప్రభుత్వంవిడనాడాలి.

హోటల్, మిఠాయి, బేకరీ, టీ దుకాణములు తయారుచేసే పదార్థాలపైన అమ్మకం పన్ను రద్దుచేయాలి.

ఆహార పదార్థముల కల్తీ నిరోధక చట్టాన్ని ఆచరణయోగ్యముగా సవరించాలి. (వి. వి.)

పాగుభూమిని రాజకీయ బాధితుల కివ్వరాదు

శాసనసభ్యుని విజ్ఞప్తి

హైద్రాబాద్, డిసెంబరు 16

హరిజనులు సాగుచేసుకుంటూన్న భూమిని కాకుండా వేరేభూమిని రాజకీయ బాధితులకు యివ్వాలని శాసనసభ్యులు శ్రీ గంజి నాగేశ్వరరావుగారు రెవెన్యూమంత్రికి విజ్ఞప్తినియిచ్చారు.

శ్రీ నాగేశ్వరరావు తూ. గో. జిల్లా అమలాపురం తాలూకా ఎస్ కొత్తపల్లి హరిజన సొసైటీ అధ్యక్షు, కార్యదర్శులతో రెవెన్యూ మంత్రిని హైద్రాబాదులోగలుసుకుని సొసైటీకి పట్టాతో పాటు ఒక మెమొరాండం కూడ యిచ్చారు

ఈ సొసైటీలోవున్న 225 మంది సభ్యులకు ప్రభుత్వం 1922 లో 235 ఎకరాల బంజరుభూమిని లీజుకు యిచ్చింది. వారు ఎంతో డబ్బు, శ్రమ ఖర్చుపెట్టి ఆ భూమిని అభివృద్ధి చేశారు. 1961 లో ప్రభుత్వం ఆ భూమిలో 78.88 ఎకరాలను రాజకీయ బాధితులకు యిచ్చింది. అయినప్పటికీ యిప్పటి వరకూ సొసైటీ సభ్యులే ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తూ, సాగుచేసుకుంటున్నారు. 28 సంగలు హరిజనులు సాగుచేసుకుంటూన్న భూమిని రాజకీయ బాధితులకు యిస్తే హరిజనులకు బ్రతుకు తెరువులేకుండా పోతుంది. అందుచేత మంత్రి తిరిగి ఆలోచించి ఆ భూమిని హరిజన సొసైటీకే పట్టాయివ్వాలని, రాజకీయ బాధితులకు వేరేచోట చేదవాళ్ళ ఆక్రమణలోను, సాగులోను లేని భూములను యివ్వాలని అందులో కోరారు.

మంత్రి సమాధానం చెబుతూ, జిల్లా కలెక్టరు నుండి రిపోర్టు రప్పించుకొని చర్యతీసుకుంటాడన్నారు.

విజయవాడ విశేషాలు

నీటిసప్లయి స్కీము

విజయవాడ, డిసెంబరు 18

విజయవాడ పట్టణానికి లోగడ తాము సూచించిన "డైరెక్టు వాటర్ సప్లయి స్కీము"ను త్వరలో అమలు పరచి పశ్చిమాన నీటిని సప్లయి చేయుటలో ప్రైవేటు ఆఫీసరు సర్వేచర్యలు తీసుకోవాలని కోరుతూ విజయవాడ పన్నుచెల్లింపుదార్లు సంఘం వారు తీర్మానం చేశారు.

ఇటీవల వీరు శ్రీ కె. వి. నాయుడుగారి అధ్యక్షతన సమావేశమై ఈ తీర్మానం చేశారు.

పండుల తొలగింపువల్ల తగిన పారిశుధ్య నీబ్బందిని పెంచలేదనీ, అందువల్ల దోమలబాధ పెరిగిందనీ, అందువల్ల నీటి వసతికల పబ్లిక్ పాయిఖానా దొడ్లునిర్మించాలనీ మరొకతీర్మానంలో కోరారు.

కలప వర్తక సభ

విజయవాడ, డిసెంబరు 15

విజయవాడ కలపవర్తక సంఘం 17 వ వార్షికోత్సవం ఇటీవల సంఘ భవనంలో జరిగింది.

గోదావరి వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ సి. వి. రామమోహనరావుగారి సభకు అధ్యక్షత వహించారు.

సంఘ కార్యదర్శి శ్రీ టి. గోపాలరావు నివేదిక సమర్పించారు.

కలప వర్తకుల సమస్యలను గురించి శ్రీయుతులు గోపు వెంకటకృష్ణమూర్తి, కొండిశెట్టి సూర్యనారాయణ, పి. కుటుంబరావు, కొల్లిపర సత్యనారాయణ, దిగవల్లి రామగిరిరావుగార్లు ప్రసంగించారు.

నూతన సంవత్సరానికి ఈక్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: శ్రీ కొల్లిపర సత్యనారాయణ, ఉపాధ్యక్షులు: శ్రీ కొల్లిపర సూర్యనారాయణమూర్తి, కార్యదర్శి శ్రీ తమ్మిన గోపాలరావు, సంయుక్త కార్యదర్శి. శ్రీ గబ్బిట గురునాథం; కోశాధికారి. శ్రీ భోగరాజు అప్పారావు. కార్యవర్గ సభ్యులు. శ్రీయుతులు కె. ఆదిశేషయ్య, ఎ. వి. ఆర్. ఆచార్యులు, గంగరాజు గోపాలకృష్ణమూర్తి, శ. సూర్యనారాయణ, సి. హెచ్. ఆనందరావు, జి. వి. కె. మురళి ఆర్యా.

నుచ్చుమల్లి గ్రామములో యువజన సంఘ సమావేశం రూపట్టుగారి అధ్యక్షతన జరిగింది. 84 మంది హాజరయ్యారు. శ్రీ జి. డి. రూపట్టుగారు అధ్యక్షులుగా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు

కంభం చెరువుక్రింద వరిపంటకు దెబ్బ

శిస్తురెమిషన్ యివ్వాలని జాయింట్ కలెక్టరుకు ఆయకట్టురైతుల విన్నపం

కంభం, డిసెంబరు 16

కర్నూలు జిల్లా కంభం చెరువులో సకాలవర్షం లేక తగినంత నీరు లేనందున వరిపంట దెబ్బతిన్నదనీ, కాబట్టి చెరువుక్రింద - చేసిన పండని భూమికి శిస్తు రెమిషన్ మంజూరు చేయాలనీ కోరుతూ ఆయకట్టు రైతులు కర్నూలు జాయింట్ కలెక్టరుకు మెమొరాండం యిచ్చారు.

ఈ నెల 10 వ తేదీన కంభంచెరువు క్రింది రైతాంగం 100మంది కర్నూలు జిల్లా జాయింటు కలెక్టరు కంభం వచ్చిన సందర్భంలో శ్రీ పూల సుబ్బయ్య, శ్రీ తుపాకుల బసవయ్య, శ్రీ గడ్డి రాచులింగయ్య గార్ల నాయకత్వాన జాయింటు కలెక్టరును కలుసుకొని మెమొరాండం యిచ్చారు.

మెమొరాండంలో వారిలా తెలిపారు:

ఈ సంవత్సరం సకాలములో వర్షాలు పడనందున, రైతాంగం చేసుకొన్న వరినారు ఎండిపోయింది. అలస్యముగా చెరువులోకి నీరు వచ్చేసరికి, 10 చేల ఎకరాలలోనూ దాదాపు 200 ఎకరాలలోనే నాటువేశారు మిగతా రైతాంగం నాటువిడిగా తరుణం పోయిన తరువాత నారు పోయగా సైదు పొట్టిగా పెరిగి యకరానికి 1 లేక 2 బస్తాలవరకు ధాన్యం పండింది. ఈ పైరుకూడ 800 ఎకరాలలో సేకరించారు. తక్కిన మాగాణిలో నారి పైరు చేశారు. ఈ రాగి పైరుకూడా అతకలేదు. దీన్ని కూడా జవుకు మాగాణిలో చేయలేదు. దుక్కిదున్నినా కొద్దిగా అతికలేదు పురుగు పట్టింది. ఈ పరిస్థితులవల్ల కంభం చెరువు క్రింది రైతాంగాని కేయేడు దరిదాపు కరువు దాపరించింది. చెరువులో కొద్దిగా నీళ్ళువున్నా, కండవ కారుకు సరిపోవు. అందువల్ల పైరుచేయని, చేసిన పైరు పండని రైతాంగానికి శిస్తు మాఫీ చేయాలి.

చెరువు క్రింది పంటకాల్వలు చాలా సంవత్సరముల క్రింద త్రవ్వివున్నందున, రిపేరీలు లేక నీరు చాలా దుబారాగా పోతూవున్నది. కావున ప్రధాన పంటకాల్వలకు సిమెంటుతో రిపేరుచేయాలి. ఈ రిపేరు పనిని శీఘ్రగతిలో మొదలుపెట్టి మేనెలలోపలనే పూర్తిచేయాలి.

జాయింటు కలెక్టరు ఈ మెమొరాండంలోని విషయములు న్యాయమైనవేనని, వెంటనే శిస్తుమాఫీకి సిఫారసు చేస్తానని, పంట కాల్వల రిపేరులో కూడ చేతనైన సహాయం చేస్తానని అన్నారు.

కె. సి. కెనాల్ రైతుల ఇక్కట్లు

హైద్రాబాద్, డిసెంబరు 16

కె. సి. కెనాల్ ప్రాంతంలో అదనపు పన్నుల వల్ల, చాలినంత నీరు సకాలంలో సప్లయిచేయక పోవడంవల్ల, ప్రభుత్వం స్వాధీనపరచుకొన్న భూములకు నష్టపరిహారం ఇవ్వకపోవడంవల్ల, రైతులకు కలుగుతున్న ఇబ్బందులను గూర్చి కె. సి. కెనాల్ ప్రాంతీయ రైతు ప్రతినిధులు శ్రీ ఎం.వి. సుబ్బారెడ్డి, శ్రీ ఎ. సుదర్శనవర్మ, శ్రీ ఎం. లక్ష్మీనారాయణరెడ్డి (ఎం. ఎల్. ఎ.) ఇటీవల ముఖ్యమంత్రికి, పి. డబ్ల్యు. డి. మంత్రికి వినతిపత్రాలు సమర్పించారు.

మంత్రులు సమాధానమిస్తూ, ఇందుకు సంబంధించిన అధికారులకు ఈ వినతి పత్రాలు పంపిస్తామని చెప్పారు. అభివృద్ధిపన్ను వగైరా ఆర్థిక సమస్యలు ఈ వినతి పత్రంలో ప్రస్తావించబడ్డాయి కాబట్టి ఆ యా అధికారులనుండి సమాధానాలు వచ్చిన తర్వాత, మంత్రివర్గ స్థాయిలో వీటిని చర్చించవలసి ఉంటుందన్నారు. చర్చల ఫలితాన్ని గూర్చి తర్వాత తెలియజేస్తామని చెప్పారు.

తాఫీపనివారిసమావేశం

పాలకొల్లు, డిసెంబరు 18

పాలకొల్లు తరిపర గ్రామాలలో నున్న తాఫీపనివారలు 200 మంది ఈ నెల 11 వ తేదీన సమావేశమై మూకుమ్మడిగా యూనియన్ ఏర్పాటు చేసుకొన్నారు. సమావేశానికి శ్రీ ఓదూరి ముసలయ్యగారు అధ్యక్షత వహించారు. శ్రీ నక్కిన బాలయ్యగారు సమావేశంలో మాట్లాడారు.

శ్రీ ఓదూరి ముసలయ్యగారు అధ్యక్షులుగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు

నందిగామ సమితి భవన శంకుస్థాపన

నందిగామ, డిసెంబరు 17

నందిగామ పంచాయతీసమితి భవన శంకుస్థాపనను మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు 20 వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు చేస్తారు

ఆ ఉదయం 8 గంటకు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు జండా ప్రతిష్ఠాపన చేస్తారు.

దామరమడుగు, డిసెంబరు 10

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా యువజనసంఘం ఆధ్వర్యాన కోవూరులో ఇటీవల మేకప్ పాఠశాల జరిగింది. 20 మంది విద్యార్థులు వివిధ నాటకి సమాజములనుండి వచ్చి పాల్గొన్నారు.

డాక్టర్ డిగ్రీపొందండి!

ఇంటిలో తీరికగా కూర్చొనివుండేవారు, పోస్టల్ ట్యూషన్ పొంది, ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పొందిన కాలేజీద్వారా మీకు డిప్లొమా పొందవచ్చును

వివరిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి

Indian Homeopathic College (vav) JULLUNDER CITY.



వ్యాపారవివరములకు: రాకాకార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్. విజయవాడ-2 మద్రాసు, ఎర్నాకులం హైద్రాబాద్, కటక్.



నెల్లూరులో 'లా' కాలేజీ ఆవశ్యకత

పట్టణ విద్యార్థి కార్యకర్తల తీర్మానం

నెల్లూరు, డిసెంబరు 15

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి 'లా' కాలేజీ లేకపోవటం లోటనీయనవసరం, అటువంటి కాలేజీకి నెల్లూరు పట్టణం అనువైనదనీ ప్రభుత్వానికి, విశ్వవిద్యాలయానికి విజ్ఞప్తి చేస్తూ నెల్లూరు పట్టణ విద్యార్థి ఫెడరేషన్ సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు.

డిసెంబరు 10వ జరిగిన ఈ సభకు శ్రీ వి. వి. శివయ్యగారు అధ్యక్షత వహించారు. సమావేశంలో ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులు శ్రీ ఓ. జి. దేవరాజుగారు పాల్గొన్నారు. గత రెండు సంవత్సరాల్లో ఫెడరేషన్ కృషిని-ముఖ్యంగా మూడేండ్ల డిగ్రీ కోర్సు విషయంలో చేసిన కృషిని - ఆయన వివరించారు. శ్రీ శ. వి. రమణయ్య, శ్రీ పి. కృపానందగార్లుకూడా మాట్లాడారు.

నెల్లూరుజిల్లా ఫెడరేషన్ మహాసభను 1961 జనవరిలో నెల్లూరులో జరపనిర్ణయించారు.

శ్రీ పింగళరాజు ప్రసాదరావుగారు కార్యదర్శిగా 11 మందికల పట్టణ విద్యార్థి ఫెడరేషన్ కార్యవర్గం ఎన్నికైంది. కార్యవర్గ సంఖ్య 18 గా వుండాలని నిర్ణయించారు కూడా.

ఒంగోలు విద్యార్థి ఫెడరేషన్

ఒంగోలు, డిసెంబరు 15

ఒంగోలు పట్టణ విద్యార్థి ఫెడరేషన్ సర్వసభ్య సమావేశం టాగూర్ ట్యుటోరియల్ కాలేజీలో శ్రీ పాచ. వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతన 9 వ తేదీన జరిగింది. మూడేండ్ల డిగ్రీకోర్సు I పార్టు తప్పనిసరిని II పార్టుకు వదలుకానివ్వాలనీ, బచ్చే విద్యాసంవత్సరం నుండి గుంటూరులో పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులను ప్రారంభించాలనీ విశ్వవిద్యాలయం వారిని కోరుతూ తీర్మానించారు.

బందరు పురమందిరంలో శ్రీ పెనుమర్తి లక్ష్మీపతిశాస్త్రిగారికి పౌరులు భారతీ సమితి ఆధ్వర్యమున డిసెంబరు 6వ తేదీన సన్మానం జరిగింది.

ఎ. వి. యన్. కళాశాల శత జయంత్యుత్సవాలు

విశాఖపట్నం, డిసెంబరు 15

విశాఖపట్నంలోని మిసెస్ ఎ. వి. యన్. కళాశాల యేర్పడి వందసంవత్సరాలయిన సందర్భంగా యీనెల 21, 22, 23 తేదీలలో శతజయంత్యుత్సవాలు జరుగుతాయి.

మొదటిరోజు సభా కార్యక్రమ నిర్వహణకు యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ అధ్యక్షులు శ్రీ చింతామణి దేశముఖ్, రెండవనాటికి శ్రీ కొంటెపాటి రామమూర్తి, మూడవనాటికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ మని కన్నయ్యగారలు వస్తున్నట్లు తెలుస్తున్నది.

సభలు - సమావేశాలు

నందిగామతాలూకా దివ్యతీయసైనర్ ఇరిగేషన్ మహాసభ 20-12-60 న నందిగామలో జరుగుతుంది.

* * *

ఎర్రకాల్వ వరద నిరోధక మహాసభ ఈనెల 22 వ నిడదవోలులో జరుగుతుంది. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, పి. డబ్ల్యు. డి మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగార్లు సభలో పాల్గొంటారు.

దామరమడుగులో ప్రసూతి కేంద్రం

దామరమడుగు, డిసెంబరు 8

నెల్లూరు జిల్లా దామరమడుగులో నిన్న ప్రసూతి కేంద్ర భవనానికి రాష్ట్ర మహిళా సంక్షేమశాఖ అధ్యక్షురాలు శ్రీమతి శకుంతలాదేవిగారు ప్రారంభోత్సవం జరిపారు.

ఈ సభకు నెల్లూరుజిల్లా సంక్షేమ సంక్షేమ శాఖాధ్యక్షురాలు శుభప్రదాదేవిగా రధ్యక్షత వహించారు.

ఆంధ్రమహిళా సమాజ వార్షికోత్సవం

బరంపురం, డిసెంబరు 18

ఆంధ్రమహిళా సమాజ వార్షికోత్సవం ఈనెల 9, 10, 11 తేదీలలో జరిగింది. ఈ సందర్భంలో సమాజ స్థాపకురాలు శ్రీమతి బుర్రా బుచ్చి బంగారమ్మ (87సం) గారికి సన్మానం చేశారు. మహిళలే కృష్ణతులాభారం నాటకం ప్రదర్శించారు. శ్రీ విశ్వనాథ వరహా కృష్ణంహాశాస్త్రిగారి రధ్యక్షతన సాహిత్యగోష్ఠి జరిగింది

యువజన నాటకసంఘంవారు మహిళాసమాజంవారికి వెయ్యి ఒక్క రూపాయి విరాళం అందించారు.

పాలమూరులో దీనజనశరణాలయం

పాలమూరు, డిసెంబరు 11

స్థానిక శ్రీరామకృష్ణ సేవాసమితి వారుతలపెట్టిన దీనజన శరణాలయానికి శ్రీ చిరంతి నారసంగస్వామి గారు నిన్న యిక్కడ శంకుస్థాపన చేశారు. ఈ సేవాసమితివారు లోగడనుంచీ యిక్కడ ఒక ధర్మాసుపత్రిని నిర్వహిస్తున్నారు. ఇక్కడ దీనజన శరణాలయములో ప్రతినిత్యం 10 మందికి తక్కువ కాకుండా భోజన పదుపాయాలు చేస్తున్నారు.

పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు - ఆంధ్రప్రదేశ్

టెండరు నోటీసు - నెంబరు 11/60-61

1. ఈ దిగువ నుదహరించిన పనులకుగాను సీలుచేసిన టెండర్లు శ్రీ నాగార్జునసాగర్ కుడికాలువ సూపరింటెండింగు యింజనీరువారిచే (సివిల్ కాలనీ - విజయపురి సౌత్) వారి ఆఫీసునందు ది 1-2-61 సాయంత్రము 4 గంటల వరకు తీసుకొనబడును.

క్రమ సం.	పని పేరు	ఎర్నెస్టుమని డిపాజిట్	సెక్యూరిటీ డిపాజిట్	కాల పరిమితి
	నాగార్జునసాగర్ కుడి కాల్వను ఈ దిగువ నుదహరించిన రీచిలలో త్రవ్వుట			
1.	మై 35-4 ఫ 380 అ నుండి మై 36-0-0 వరకు	రు. 8,750	రు. 8,750	12 నెలలు
2.	మై 86 నుంచి మై 87 వరకు	రు 14,500	రు. 14,500	1
3.	మై 53-1-0 నుంచి మై 54-1-0 వరకు	రు. 10,700	రు. 10,700	
4.	మై 54-1-0 నుండి 55-0-0 వరకు	రు. 10,750	రు. 10,750	
5.	మై 55-0-0 నుంచి మై 56-0-0 వరకు	రు. 7,750	రు. 7,750	12
6.	మై 56-0-0 నుంచి మై 57-0-0 వరకు	రు. 6,500	రు. 6,500	12 ,,

2. ఒక్కొక్క పనికి టెండరుఫారముల ఖరీదు సెల్సుటాక్సుతో సహా పన్నెండు రూపాయల ఇరువదివార్లు వసూలైనవి.
3. టెండరుఫారములకు చివరితేది 17-1-61 లోపుగా పంపబడును.
4. టెండరుఫారములు ది 19-1-61 తరువాత యివ్వబడును.
5. కంట్రాక్టు ఫారము: లంప్‌సమ్.
6. టెండరుఫారముల ఖరీదు శ్రీ పే అండ్ అకౌంట్సు ఆఫీసరు మాచర్లవారిపేర చెల్లించి పదకు డ్రాఫ్ట్ టెండరుఫారముల దరఖాస్తులతో జతపరచవలెను. అట్టి డ్రాఫ్ట్‌లతో జతపరచని దరఖాస్తులు తిరస్కరింపబడవు.

(సం యన్ వి పలపలరావు,
సూపరింటెండింగ్ యింజనీరు, 9—12—196

ఐరాస కార్యదర్శికి అత్యవసరాధికారాలు

కాంగోలో నూరురోజులవరకు యివ్వాలని ఐరాసలో ప్రతిపాదన

ఐరాస, డిసెంబరు 17

కాంగోలో నూరు రోజుల పాటు వ్యవహరించేందుకు ఐరాస కార్యదర్శి హామర్షల్డ్‌కు అత్యవసర అధికారాలిచ్చే ప్రతిపాదన ఒకటి ఐరాస సర్వ సభ్య సమావేశంముందుకు నేడు ఆకస్మికంగా వచ్చింది

ఇతర లాటిన్ అమెరికా దేశాల ప్రభుత్వాలతో సంప్రతించకుండానే హామర్షల్డ్ ప్రతినిధి యీ అభిప్రాయానికి గతరాత్రి వచ్చారు. దీనిపై ప్రతినిధులెవ్వరూ తమ అభిప్రాయాలను బయటకు వెల్లడించలేదు

కాంగోలో బందీచేసిన రాజకీయ నాయకులను వెంటనే విడుదల చేయాలంటూ భారత, యుగోస్లావియాలు ప్రవేశపెట్టిన ముసాయిదా తీర్మానాన్ని బలపరచే ఇతర ప్రతినిధుల జాబితాను భారత యుగోస్లావియా ప్రతినిధులు తయారు చేస్తున్నారు.

ముసాయిదా తీర్మానాన్ని బలపరుస్తున్నట్లు సింహళం ప్రకటించింది. కాంగోలో చట్టబద్ధమైన ప్రభుత్వం ఉనుంబాదేనని, ఉమంబాకే అత్యధిక కాంగో ప్రజలు బలపరుస్తున్నారని సింహళ ప్రతినిధి పిరేరా తెలియజేశారు.

కసువూబూ ప్రతినిధి వర్గానికి ఐరాసలో స్థానమివ్వడం అత్యావశ్యకరమని సింహళ ప్రతినిధి వాఖ్యానించారు. దీనివల్ల రాజీసంఘటనా కార్యక్రమాన్ని ఐరాస భగ్నం చేసినదని, తద్వారా ఐరాస నిష్పాక్షిక సంస్థగా వ్యవహరించలేక పోయిందని కూడా సింహళ ప్రతినిధి పిరేరా విమర్శించారు. కాంగోలో ఐరాస తూర్పుల వల్ల సంస్థ దెబ్బతినడమేగాక బలప్రయోగ విధానాన్ని పునఃస్థాపితం చేస్తుందని ఈ పద్యాలను తాము చూడకుండా తుంచివేస్తున్నారని ఆయన అన్నారు.

బొగ్గు, కోక్‌లపై ఎక్సైజ్ సుంకం

న్యూఢిల్లీ, డిసెంబరు 17

కనులగండి - ఉత్పత్తిఅయి బయటకు వచ్చే బొగ్గు, కోక్‌లపై మెట్రిక్ టన్ను ఒక్కంటికి రు. 49-21 నపైలు వసూలు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది ఇది 1961 జనవరి 1వ తేదీ అలోపలికి రానున్నది ప్రస్తుతం మెట్రిక్ టన్ను ఒక్కంటికి రు. 8.0 లు మాత్రమే వుంది.

కొత్త వేతనాల స్కేళ్లను ఎన్నుకోండి

ఉపాధ్యాయసంఘం ప్రకటన

హైదరాబాదు, డిసెంబరు 17

1958 నవంబరు 1వ తేదీనాటికి తెలంగాణాలో 154-275, 60-190, 61-180 వేతనాల స్కేళ్లలోవున్న ఉపాధ్యాయులూ, ఆంధ్రలో 85-175 స్కేలులో వున్న ఉపాధ్యాయులూ ప్రభుత్వం ప్రకటించిన కొత్త వేతనాల స్కేళ్లను వచ్చే జనవరి 1వ తేదీలోగానే ఎన్నుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వోపాధ్యాయుల సంఘం నేడొక ప్రకటనలో కోరింది.

భారతదేశ చీరెలపై విదేశవనితల మోజు

న్యూఢిల్లీ, డిసెంబరు 16

భారతదేశ చీరెలపై విదేశీ వనితల మోజు నానాటికీ పెరుగుతోందని వాణిజ్యశాఖా మంత్రి శ్రీ నిత్యానంద కానుంగో నేడు లోక్‌సభలో తెలియజేశారు 1960 మొదటి తొమ్మిదినెలల్లో బెల్జియం, బర్మా, ఆస్ట్రేలియా, ఇటలీ, సౌదీ అరేబియా, దక్షిణ ఆఫ్రికా, సింగపూర్, డెన్మార్క్, అమెరికా, బ్రిటన్‌లకు భారతదేశపట్టులు చీరలు భారీగా రవాణా అయినట్లు మంత్రి తెలిపారు

న్యూనిక్‌లో విమాన ప్రమాదం

న్యూనిక్, డిసెంబరు 17

అమెరికా సైనిక విమాన మొకటి ఇక్కడ కూలిపోయి ట్రాంబండి పడి ఫడగా ముప్పయి ఏడుగురు వ్యక్తులు మరణించినట్లు తెలుస్తోంది ఇద్దరు ఏడుగురు సైనికులున్నారు విమానం న్యూనిక్ నుండి ఇంగ్లాండు లోని వార్డ్‌ల్డ్ స్టావరానికి వెళ్ళుతుండగా ఈ ఘటన జరిగింది.

ఇప్పటికి ఇరవై గంటలకు ముందే రెండు విమానాలు కూలి 184 మంది చనిపోయిన విమానం పాతకులకు విశదమే

కృశ్చేవ్ అస్వస్థత

లండన్, డిసెంబరు 17

సోవియట్ ప్రధాని కృశ్చేవ్ ఇంతకు ముందు భావించినదానికంటే ఎక్కువ జబ్బులోవున్నట్లు లండన్ మితవాద పత్రిక "డెయిలీ మెయిల్" నేడు ప్రకటించింది.

ఇంతకుముందుకంటే నేడు జబ్బు ఎక్కువగా వున్నదని డాక్టర్లు అన్నారనీ, అయితే ఆందోళన చెందవలసిన అవసరమేమీ లేదన్నారనీ ఈ పత్రిక వ్రాసింది

శ్రీ నెహ్రూకు రుమేనియా ప్రధాని ఆహ్వానం

వియన్నా, డిసెంబరు 17

రుమేనియా సందర్శించవలసిందిగా ప్రధాని నెహ్రూకు ఆ దేశ ప్రధాని చివుర్డాయికాపంపిన ఆహ్వానానికి జవాబు వ్రాస్తూ శ్రీ నెహ్రూ రుమేనియా సందర్శించడం తనకు సంతోషదాయకమైన విషయమని తెలిపినట్లు బుఖారెస్టు రేడియో ప్రకటించింది

శ్రీమతి సిరిమావో భారతదేశ పర్యటన

డిసెంబరు 20 నుండి

కొలంబో, డిసెంబరు 17

సింహళ ప్రధానమంత్రిణి శ్రీమతి బండారునాయకే డిసెంబరు 20 వ తేదీనుండి జనవరి 6 వరకూ భారతదేశంలో పర్యటించనున్నారని సింహళ రక్షణ, విదేశ వ్యవహారాల శాఖ నేడు ప్రకటించింది.

సిరిమావోవెంట ఆమె ముగ్గురు బిడ్డలూ; ఆంతరంగిక కార్యదర్శి డాక్టర్ ఎస్ హెచ్. రత్నదర్శి, ఆయన సతీమణి, ప్రొటోకాల్ ఛీఫ్, ఐ ఎల్ మెండిస్, వ్యక్తిగత సహాయకురాలైన టి ఇ ఫరీద్, పర్సనల్ అసిస్టెంటు గుణశేఖర్ కూడా భారతదేశ పర్యటనకు వస్తున్నారు.

భారతదేశంలో శ్రీమతి సిరిమావో వున్నంతకాలమూ ఆమె, ఆమె పరివారమూ భారత ప్రభుత్వ అతిథులుగా వుంటారు ఆమె భారతదేశంలోవున్న సమయంలో బుద్ధగయ, సారనాథ్, సాంచీ, ఆగ్రాలతో పాటు అనేక చారిత్రక మత ప్రాముఖ్యతగల ప్రదేశాలనుకూడా సందర్శిస్తారు శ్రీమతి సిరిమావో ప్రధాని నెహ్రూ ప్రత్యేక అతిథిగా ఢిల్లీలో మూడురోజులు గడుపనున్నారు శ్రీమతి సిరిమావో ఢిల్లీలో వున్నప్పుడు భారత - సింహళ సంబంధాల విషయమై ప్రధాని నెహ్రూతో సంభాషించే అవకాశాలనుగూర్చి రక్షణశాఖ ప్రకటనలో యేమీ పేర్కొనలేదు.

బ్రహ్మపుత్రలో బోటు ప్రమాదం

పాండూ (అస్సాం), డిసెంబరు 17

బాగా క్రిక్కిరిసిన జనంతో వున్న ఒకబోటు అమింగాన్ అన్నప్రదేశానికి సమీపంలో బ్రహ్మపుత్ర నదిలో ఒక స్టీమరుకు గుద్దుకుని నీటిలో మునిగిపోయింది ఫలితంగా 18 మంది వ్యక్తులు మునిగిపోయినట్లు తెలుస్తోంది. నలుగురు రక్షింపబడ్డారు మిగిలినవారి పరిస్థితి యింకా తెలియలేదు.

కేరళ బ్యాంకులకు మారటోరియం

వాటి విలీనీకరణకు విలుగా కేంద్ర ఉత్తర్వు

తిరువనంతపురం, డిసెంబరు 17

కేరళలో అయిదు బ్యాంకుల విషయంలో కేంద్ర ప్రభుత్వం మూడు నెలలపాటు మారటోరియం ప్రకటించింది. అంటే ఈ బ్యాంకులు ఈమూడు నెలలు ఖాతాదార్లకు, బాకీలు డిపాజిట్ మొత్తాలు చెల్లించనవసరం లేదు.

ఈ బ్యాంకులను విలీనంచేసి వీటికి ఆర్థిక బలం చేకూర్చడానికై కేంద్ర ప్రభుత్వం ఈ ఉత్తర్వు జారీచేసిందని కేరళ ముఖ్యమంత్రి ధానుపిళ్ళై నేడొక ప్రకటన చేశారు.

ఇటీవల పాలై బ్యాంకు ఆర్థిక పరిస్థితిలోచిక్కి-చివరకు రద్దయిన విషయం పాఠకులకు విదితమే.

మారటోరియం ఉత్తర్వువల్ల ప్రజలకు కొంత ఇబ్బంది కలిగినా, ఆందోళన పడవలసిన పనిలేదనీ, త్వరలోనే వీటి విలీనీకరణ పూర్తి అవుతుందనే తాము ఆశిస్తున్నామనీ శ్రీ ధానుపిళ్ళై తమ ప్రకటనలో చెప్పారు

ఈ బ్యాంకులిని తిరువాన్కూరు ఫార్వర్డ్ బ్యాంకు, కొట్టాయం ఓరియంటల్ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ న్యూ ఇండియా, సీసామిడ్‌లాండ్ బ్యాంకు, వినాడ్ బ్యాంక్

ప్రయోగ కేంద్రాలు

రాష్ట్రాల సూచనలకు ప్రణాళికాసంఘ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 17

తృతీయ ప్రణాళిక ముసాయిదాలో నిర్దేశించిన గ్రామీణ మానవ బలగాన్ని వినియోగించుకునే అభివృద్ధి పనులకుగాను ఈ సంవత్సరం 81 ప్రయోగకేంద్రాల్ని ప్రారంభించాలని పదహారు రాష్ట్రాలు పంపిన ప్రతిపాదనలను కేంద్రప్రణాళికాసంఘంఆమోదించినట్లు తెలుస్తోంది. ఈ కేంద్రాలు సమాజాభివృద్ధి కేంద్రాలలో సెలకొల్పుతారు సిక్కిక్కడ కేంద్రానికి ఇందుకయే ఖర్చు రు 2 లక్షలు.

కేరళ రాష్ట్రంలో కుటుంబనియంత్రణ

త్రివేంద్రం, డిసెంబరు 17

కేరళ రాష్ట్రంలో, ముగ్గురు, నలుగురు బిడ్డలు గల స్త్రీలలో దాదాపు నూటికి ఎనభైమంది తమకు ఇక బిడ్డలు అక్కరలేదనే అభిప్రాయం వెలిబుచ్చినట్లు ఇటీవల జరిపిన నమూనా సర్వే తెలుపుతున్నది.

ఈ రాష్ట్రంలో తృతీయ ప్రణాళికలో కుటుంబ నియంత్రణ కార్యకలాపాలకోసం నలభైలక్షల రూపాయలు ఖర్చుపెట్టదలచారు. వచ్చే సంవత్సరం 50 చోట్ల కుటుంబ నియంత్రణ కేంద్రాలు నెలకొల్పుతారు.

1958 నుండి ఈ సంవత్సరం అక్టోబరువరకు రాష్ట్రంలో 14,122 మందికి స్టెరిలైజేషన్ ఆపరేషన్లు జరిగాయి. ఇందులో 7,000 మంది పురుషులు ఉన్నారు,

న్యూఢిల్లీ, డిసెంబరు 17

నేతాజీసుభాస్ చంద్రబోస్‌కుమార్తె అనితాబోసు నేడు విమానంలో కలకత్తా నుండి యిక్కడికి వచ్చారు. ఆమె వయస్సు 18 సంవత్సరాలు. ఆమె ఇక్కడ అయిదురోజులుంటారు.

వివిధ కళాశాలల్లో మూడోరోజు సమ్మె

పలుచోట్ల జయప్రదంగా సాగినట్లు వార్తలు

విజయవాడ, డిసెంబరు 17

ఆంధ్ర విశ్వ విద్యాలయంలోని అనుబంధ కళాశాలల విద్యార్థులు మూడవనాడు కూడ సమ్మెను జయప్రదంగా కొనసాగిస్తున్నట్లు నేడిక్కడికి వార్తలు అందాయి

గుంటూరులో సైకిళ్ళపై 500 మంది ఊరేగింపు జరిపి న్యూసిటీ సినిమా హాలులో సమావేశమై ఈ క్రింది తీర్మానాలు చేశారు

1. సెంట్రల్ కమిటీ ఆదేశాను సారం వైస్ ఛాన్సలర్ విద్యార్థుల కోర్కెలు ఒప్పుకునేవరకూ శాంతియుతంగా సమ్మెచేయాలి.

2. విద్యార్థుల కోర్కెలను వైస్ ఛాన్సలర్ త్వరలో అంగీకరించని పక్షమున బుధవారంనుండి కొందరు విద్యార్థులు నిరశనవ్రతం చేయాలి.

3. బుధవారం లోపల విద్యార్థులంతా పట్టణంలో ప్రముఖులవద్దనుండీ, తల్లిదండ్రుల వద్దనుండీ యెక్కువగా టెలిగ్రాంలూ, ఉత్తరాలూ, వైస్ ఛాన్సలర్‌కు పంపేటట్లు చేయాలి.

విద్యార్థులు ఆర్థికసహాయం చేయవలసిందిగా కార్యాచరణ సంఘం విజ్ఞప్తి చేసింది.

నరసరావుపేట

నరసరావుపేట, డిసెంబరు 17

నరసరావుపేట కళాశాల విద్యార్థులు మూడవనాడు నేడు కూడ సమ్మెను జయప్రదంగా చేశారు. సమ్మెను భగ్నం చేయాలని ప్రిన్సిపాల్ విఫల ప్రయత్నంచేశారు. విద్యార్థులు కళాశాలలోకి రావలసిందిగా మైకుద్వారా ప్రచారంచేశారు అయినప్పటికీ ఏ పదిమందో తప్ప విద్యార్థులంతా సమ్మెలో పాల్గొన్నారు.

నేటి సాయంత్రం పట్టణంలోని ప్రధానవీధుల్లో ఊరేగింపు జరపాలని నిర్ణయించుకొన్నారు.

నిరాహారదీక్ష

అవసరమయితే ఆఖరి చర్యగా కోర్కెలను సాధించుకొనడానికి నిరాహారదీక్ష పూనడానికి విద్యార్థులు సంసిద్ధంగా వున్నారు

పోలీసు బందోబస్తు నేడు మరీ ఎక్కువయింది. అయినప్పటికీ సమ్మె శాంతియుతంగా జరుగుతూంది.

ఒంగోలు

ఒంగోలు, డిసెంబరు 17

ఒంగోలు కళాశాల విద్యార్థులు మూడవనాడు సమ్మెను జయప్రదం చేశారు.

నర్సపూర్

నర్సపూర్, డిసెంబరు 17

నేడుకూడా నర్సపూర్ కళాశాల విద్యార్థులు సమ్మెలో పాల్గొన్నారు

తెనాలి

తెనాలి, డిసెంబరు 17

తెనాలి కళాశాల విద్యార్థులు సమ్మెను విజయవంతంగా నిర్వహించారు.

భీమవరం

భీమవరం, డిసెంబరు 17

భీమవరం డబ్ల్యు. జి. బి. కళాశాలవిద్యార్థులు అత్యధిక సంఖ్యాకులు సమ్మెలో పాల్గొన్నారు

ఏలూరు

ఏలూరు, డిసెంబరు 17

నేడు ఏలూరు కళాశాల విద్యార్థులు సమ్మెలో పాల్గొన్నారు. సమ్మెను భగ్నం చేయాలని అనేకులు కుట్రలు పన్నినా ఫలించలేదు

బాలల అంతర్జాతీయ చలన చిత్రోత్సవం

న్యూఢిల్లీ, డిసెంబరు 17

డిసెంబరు 15 వ తేదీనుండి 15 రోజులపాటు ఇక్కడ బాలల అంతర్జాతీయ చలన చిత్రోత్సవం జరుగుతుంది. దీనిని ఢిల్లీ బాలల చలన చిత్ర సమాజంవారు ఏర్పాటు చేస్తున్నారు ఇందులో 20 దేశాలకు చెందిన 50 చిత్రాలు ప్రదర్శితమవుతాయి.

కాశ్మీర్ జాతీయ మహాసభ భవిష్యత్తు

జమ్మూ, డిసెంబరు 17

కాశ్మీర్‌లో జాతీయ మహాసభ, ప్రజాస్వామిక జాతీయ మహాసభల విలీనీకరణనుగూర్చి సంప్రతింపులు జరపడానికై ప్రధాని శ్రీ బక్షీ గులాం మహమ్మద్, శ్రీ సాదిక్ నేడు శ్రీనగర్‌కు బయలుదేరారు.

శ్రీ బక్షీ గులాం మహమ్మద్ డిసెంబరు 22 వ తేదీన తిరిగి జమ్మూకు వస్తారు. ప్రజాస్వామిక జాతీయ మహాసభ నాయకులను మంత్రివర్గంలోకి తీసుకొనే విషయమై నిర్ణయిస్తారు.

విద్యార్థులకోర్కెలకు వైస్‌ఛాన్సలర్ సమ్మతి?

సిండికేట్ ఆమోదిస్తే 20 తేదీన ఉత్తర్వు

ఏలూరు, డిసెంబరు 17

ఆంధ్ర విశ్వవిద్యాలయోపాధ్యక్షులకు విద్యార్థుల సమ్మె పరిస్థితినిగురించి తెలియజేయగా, వారివద్ద నుంచి తమకొక తంతి వచ్చినట్లు ఏలూరు సి ఆర్ రెడ్డి కళాశాల ప్రిన్సిపాలు శ్రీ డి.సుబ్రహ్మణ్యంగారు తెలియజేస్తున్నారు.

ఆ తంతిలో ఇలావుంది.

"రెండు పార్టులకూ ఒకేసారి హాజరవడానికీ, దరఖాస్తుల గడువు పొడిగించడానికీ అనుమతి ఇవ్వవలసిందిగా సిఫార్సుచేస్తూ సిండికేటు సభ్యులందరికీ జాబులు వ్రాశాను. వారు ఆమోదిస్తే 20 వ తేదీన ఉత్తరువులు జారీ అవుతాయి స్థానిక పరిస్థితుల విషయములో మీకు ఉచితమని తోచిన రీతిని వ్యవహరించండి.—వైస్ ఛాన్సలర్"

విద్యార్థుల కోర్కెను సిండికేట్‌కు సిఫారసు చేయగలనని వైస్ ఛాన్సలర్ వాగ్దానం చేశారనీ, అయినా వ్యవధి ఇవ్వకుండా విద్యార్థులు సమ్మె తలపెట్టడం శోచనీయమనీ కూడా శ్రీ సుబ్రహ్మణ్యంగారు అన్నారు.

శ్రీ రామలింగరాజు సహకారం

అమలాపురం, డిసెంబరు 17

కార్యాచరణ సంఘ సభ్యులు, శ్రీశాసన మండలి సభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ రామలింగరాజును కలుసుకొన్నారు. విద్యార్థులకు తన సహకారాన్ని అందిస్తానని శ్రీ రామలింగరాజు తెలియజేశారు.

పురప్రముఖుల అండదండలు

గత మూడురోజుల్లోనూ విద్యార్థులు, కార్యాచరణసంఘం అమలాపురంలోని వ్యాపారస్థులు, తదితర పెద్దల వద్దకు వెళ్ళి విద్యార్థుల కోర్కెలను గురించి వివరించారు. విద్యార్థులకు పురజనులు తమ అండదండలున్నాయని తెలియజేయడమేగాక చందా రూపంలో ధనసహాయంకూడ చేశారు. అందులో యాభై రూపాయలు విజయవాడలోని విద్యార్థి కేంద్ర విద్యాకార్యాచరణ సంఘానికిపంపారు.

గుడివాడ

గుడివాడ, డిసెంబరు 17

గుడివాడ ఎయస్ ఆర్. కళాశాల విద్యార్థులు నేడుకూడ శాంతియుతంగా సమ్మెను కొనసాగించారు విద్యార్థుల్లో ఐక్యత, ఉత్సాహం, పట్టుదల చాలా నిండుగా వున్నట్టుకూడా వార్తలు వస్తున్నాయి. తమ న్యాయసమ్మతమైన కోర్కెలు అధికారులు అంగీకరించేవరకూ సమ్మెను కొనసాగించేందుకే ధృఢనిశ్చయంతో విద్యార్థులున్నారు.

విజయనగరం

విజయనగరం, డిసెంబరు 17

విజయనగరం మహారాజా కళాశాల విద్యార్థులు ద్విగుణీకృత కృషి, ఉత్సాహంతో నేడు కూడా సమ్మెను జయప్రదం చేశారు గతరాత్రి విద్యార్థుల సభ జరిపారు చాలామంది హాజరయ్యారు. విద్యార్థుల కోర్కెలను విశ్వవిద్యాలయాధికారులు అంగీకరించేతవరకూ సమ్మె కొనసాగించవలసిందేనని గతరాత్రి సమావేశంలో విద్యార్థులు నిర్ణయించుకొన్నారు.

నేటి సాయంత్రం పట్టణంలోని ప్రధానవీధుల్లో ఊరేగింపు జరపాలని నిర్ణయించుకొన్నారు.

నిరాహారదీక్ష

అవసరమయితే ఆఖరి చర్యగా కోర్కెలను సాధించుకొనడానికి నిరాహారదీక్ష పూనడానికి విద్యార్థులు సంసిద్ధంగా వున్నారు

పోలీసు బందోబస్తు నేడు మరీ ఎక్కువయింది. అయినప్పటికీ సమ్మె శాంతియుతంగా జరుగుతూంది.

ఒంగోలు

ఒంగోలు, డిసెంబరు 17

ఒంగోలు కళాశాల విద్యార్థులు మూడవనాడు సమ్మెను జయప్రదం చేశారు.

నర్సపూర్

నర్సపూర్, డిసెంబరు 17

నేడుకూడా నర్సపూర్ కళాశాల విద్యార్థులు సమ్మెలో పాల్గొన్నారు

తెనాలి

తెనాలి, డిసెంబరు 17

తెనాలి కళాశాల విద్యార్థులు సమ్మెను విజయవంతంగా నిర్వహించారు.

భీమవరం

భీమవరం, డిసెంబరు 17

భీమవరం డబ్ల్యు. జి. బి. కళాశాలవిద్యార్థులు అత్యధిక సంఖ్యాకులు సమ్మెలో పాల్గొన్నారు

ఏలూరు

ఏలూరు, డిసెంబరు 17

నేడు ఏలూరు కళాశాల విద్యార్థులు సమ్మెలో పాల్గొన్నారు. సమ్మెను భగ్నం చేయాలని అనేకులు కుట్రలు పన్నినా ఫలించలేదు

శాసనసభ్యుల విజ్ఞప్తి

(1 వ పేజీ తరువాయి)

సింహారెడ్డి, కె ఎల్. నరసింహారావు, నిడిగొండ రాజేశ్వరరావు, ఆనంద రావు. (వి. వి.)

గుడివాడ ప్రముఖుల విజ్ఞప్తులు

గుడివాడ, డిసెంబరు 17

విద్యార్థుల కోర్కెలు న్యాయమైనవనీ, అనివార్య కారణాలవల్ల ప్రారంభించిన విద్యార్థుల సమ్మెవల్ల వాతావరణం కలుషితం కాకుండా చూడాలంటే వెంటనే విశ్వవిద్యాలయాధికారులు కోర్కెలను అంగీకరించాలని కోరుతూ జిల్లామిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ దుగ్గిరాల రామకోటయ్య, స్థానిక మిల్లర్స్ అసోసియేషన్ తిరపుణ ఉపాధ్యక్షులు శ్రీ అడుసుమిల్లి సుబ్బారావుగారలు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులకు తంతులు పంపారు

న్యాయవాదుల సంఘ తీర్మానం

గుడివాడ న్యాయవాదుల సంఘ సర్వసభ్య సమావేశం నేడు జరిగింది వారు సమావేశంలో ఇలా తీర్మానించారు

"మూడేండ్ల డిగ్రీకోర్సులో మొదటి పార్టులో ఉత్తీర్ణులుకానిచో రెండవపార్టు పరీక్షకుహాజరుకాగూడదన్న విశ్వవిద్యాలయనిబంధనఅసమ్మతమైనది. శ్రీ వెంకటేశ్వర, ఉస్మానియా విశ్వవిద్యాలయాల్లో వలెనే ఆంధ్ర విశ్వవిద్యాలయంలో కూడా పైనిబంధనను మార్చాలని గుడివాడ న్యాయవాదుల సంఘం తీర్మానించుకున్నది"

విద్యార్థుల న్యాయమైన కోర్కెలను అంగీకరించి పరిస్థితులను విషమింపజేయకుండా చూడాలని స్థానిక ప్రముఖ డాక్టరు శ్రీ త్రిపురనేని వెంకటేశ్వరరావు, వాణిజ్య మండలి అధ్యక్షులు శ్రీ మద్ది మోహనరావు, స్థానిక బట్టల వ్యాపార సంఘం అధ్యక్షులు శ్రీరాని కోటేశ్వరాద్రిచౌదరి, అఖిలభారత సాంఘిక సేవా మహాసభ ఆంధ్రశాఖ గౌరవ కార్యదర్శి, అఖిల భారత విద్యార్థి కాంగ్రెసు మాజీ సంయుక్త కార్యదర్శి శ్రీ వి. వి ఎస్ ప్రకాశరావుగారలు విశ్వవిద్యాలయాధికారులను కోరారు.

లావోస్‌లో అమెరికా సైనిక దురాక్రమణ

నిలువుచేసేందుకు జెనీవాసమావేశ రాజ్యాల మహాసభ ఏర్పాటుకు ఉత్తరవియత్నాంపిలుపు

దేశరక్షణకు భంగ మేర్పడిందని ప్రకటన

హాంకాంగ్, డిసెంబరు 17

లావోస్‌లో అమెరికా సామ్రాజ్యవాదుల సైనిక దురాక్రమణ చర్యలను ఆపుచేసేందుకు 1954 నాటి జెనీవా సమావేశ రాజ్యాల మహాసభ యేర్పాటు చేయడం అత్యంతావశ్యకమని వియత్నాం ప్రజాతంత్ర రిపబ్లిక్ ప్రభుత్వం నేడొక ప్రకటనలో తెలియజేసింది.

లావోస్‌లో ప్రస్తుత పరిస్థితివల్ల ఉత్తర వియత్నాం దేశరక్షణకు ప్రత్యక్షంగా భంగంకలిగే ప్రమాద మేర్పడిందని ఆదేశ ప్రభుత్వం భావిస్తున్నట్లు హానోయ్ రేడియో నేడు ప్రకటించింది.

ప్రభుత్వం విడుదలచేసిన ప్రకటనలో ఇలా వుందని రేడియో ప్రసారం చేసింది :

"లావోస్‌లో ప్రస్తుత పరిస్థితి చాలా ప్రమాదభరితంగా వుంది. కొట్లాట యింకా కొనసాగేట్టు వుంది ఇండోచైనా, ఆగ్నేయాసియాల్లో శాంతికి మళ్ళీ భంగ మేర్పడింది వియత్నాం ప్రజాతంత్ర రిపబ్లిక్ భద్రతకు ప్రత్యక్షంగా ప్రమాద మేర్పడింది.

"దీనికి అమెరికా సామ్రాజ్యవాదులు, వారి తాబేదారులు తాయ్‌లాండ్-దక్షిణవియత్నాంలలోని అభివృద్ధి నిరోధక అధికారవర్గాలు కారణం వారు లావోస్ అంతరంగిక వ్యవహారాల్లో జోక్యంకలుగచేసుకొన్నారు అభివృద్ధి నిరోధక తిరుగుబాటు నాయకుడికి వారు సైనిక సహాయంచేశారు. అంతేకాక సోసవాన్ సైనికార్యకలాపాల్లో వీరు ప్రత్యక్షంగా పాల్గొన్నారు.

జెనీవాసమావేశ ఒప్పందాలను అమెరికా భగ్నంచేసింది వియత్నాం శాంతియుతంగా విశ్వాంతకుండా అడ్డుపడింది. దక్షిణ వియత్నాంను సరికొత్త రకమైన వలసగానా, సైనికస్థావరంగాను అమెరికా సామ్రాజ్యవాదులూ వారి కీలుబొమ్మలూ తయారుచేశారు.

అందువల్ల లావోస్‌లో అమెరికా సామ్రాజ్యవాదుల దురాక్రమణను ఆపుచేయడానికి 1954 జెనీవా మహాసభలో పాల్గొన్న రాజ్యాల మహాసభను ఏర్పాటుచేయడం అత్యావశ్యకం, అత్యంత ప్రధానం అని ప్రజాతంత్ర వియత్నాం ప్రభుత్వం భావిస్తున్నది.

లావోస్‌లో యుద్ధం ఇంకా వ్యాపించకముందే అంతర్జాతీయ పర్యవేక్షణ సంఘం పని చేసేట్టు చేయడం ఈ సమయంలో అవసరం"

పర్యవేక్షణ సంఘంలో పోలెండు, కెనడా సభ్యులు, భారత దేశం అధ్యక్షులు.

ప్రధానమంత్రి అరెస్టు

(1 వ పేజీ తరువాయి)

అనుభవశూన్యులూ ఈ తిరుగుబాటు వెనుక ఉన్నారనేది స్పష్టం" అని ఆయన తన రేడియో ప్రసంగంలో అన్నారు వీరు ప్రజలను తమ ప్రచారంతో మోసపుచ్చారనికూడా ఆయన ఆరోపించారు.

చక్రవర్తి నేటి రాత్రి రాజధానికి వచ్చారన్న వార్త లండన్‌లోని ఇథియోపియా రాయబారి కార్యాలయం ధృవపరచింది

రాజభవనం కైవసం

అస్మారా, డిసెంబరు 17

ఇథియోపియాలో హైలీ సెలాసీ చక్రవర్తికి వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటు సైన్యాల్లో చివరికి మిగిలివున్న వారిపైకూడా చక్రవర్తి సైనికులు బాంబులవర్షం కురిపించి లొంగదీసుకున్నట్లు నేడు వార్తలు అందాయి. అదేవిధంగా అడ్డుబాటుండి వచ్చిన వార్తలు వెలువడుతున్నాయి.

రాజభవనంలోనే తిరుగుబాటుదార్లు బలంగా వున్నారు. అదికూడా రాజు సైన్యాలకు లొంగిపోయింది.

తిరుగుబాటుదారులు బలంగావున్న నగరంలోని వివిధ కేంద్రాలపైకూడా రాజు సైన్యం బాంబులు వేసింది

ఫ్రెంచి ముష్కరచర్యలు లక్షమందిచే ఖండన

ఆల్జీరియా స్వాతంత్ర్యానికి తోడ్పడాలని ప్రపంచ యువజనులకు అరబ్బుల విజ్ఞప్తి

కైరో, డిసెంబరు 17

ఆల్జీరియాలో ఫ్రెంచి ప్రభుత్వం చేస్తున్న దారుణ హత్యాకాండను ఖండిస్తూ ఫ్రెంచివారి దాడిని ధైర్యంతో ఎదుర్కొని పోరాడవలసిందిగా వాలంటీర్లకు విజ్ఞప్తి చేస్తూ నేడిక్కడ సమావేశమయిన లక్షమంది ఈజిప్టు ప్రజలు ఒక తీర్మానం చేశారు.

పై విషయాన్ని కైరో రేడియో ప్రసారం చేసింది. రేడియో ఇంకా యిలా తెలియచేసింది అరబ్, ఆఫ్రికా, తదితర యువజనులంతా ఆల్జీరియాకు జాతీయ విముక్తి వాలంటీర్లను పంపాలి ఆల్జీరియా స్వతంత్రం కొరకు అరబ్, ఆఫ్రికా తదితర దేశాల ప్రభుత్వాలు తమ దేశాల నుండి వాలంటీర్లు వెళ్ళేందుకు వీలు కల్పించాలి.

ఆల్జీరియా స్వేచ్ఛాస్వాతంత్ర్యాలకై విశ్వ అరబ్ రిపబ్లిక్ తమ శక్తికంతటినీ వినియోగించిసహాయపడడానికి సిద్ధంగా వున్నట్లు ఆల్జీరియా తాత్కాలిక ప్రధాని అబ్బాస్‌కు అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు కర్నల్ నాజర్ తెలియచేశారని కూడ రేడియో ప్రకటించింది.

ఇజ్మీర్‌లో వేలాది విద్యార్థుల ప్రదర్శన

ఇస్తాంబుల్, (టర్కీ) డిసెంబరు 17

ఫ్రెంచిప్రభుత్వ సైనికుల ముష్కరకృత్యాలను, నిరసించుతూ ఆల్జీరియా ముస్లింలకు సానుభూతిగాను, ఆల్జీరియా తిరుగుబాటును బలపరుస్తూనూ అనేక వేలమంది విద్యార్థులు ఇజ్మీర్ పట్టణంలో నేడు ప్రదర్శనలు చేశారు.

మరణించిన వీరులకు సంతాపసూచకంగా విద్యార్థులు ఇజ్మీర్‌లో సమావేశమై ఒక నిమిషంపాటు నిశ్శబ్దంగా నిలచున్నారు

ఆల్జీరియా జాతీయ విముక్తి సంఘటన కెండాను, ఫ్రెంచి వ్యతిరేక నినాదాలతో కూడిన పతాకాలను పట్టుకొని విద్యార్థులు ప్రదర్శనలు చేశారు

మద్రాస్‌లో ట్రాక్టర్ల తయారీ ఫ్యాక్టరీ

ప్రారంభంలో సంవత్సరానికి 8500 మాసీ ఫెర్గూసన్ ట్రాక్టర్లను తయారు చేయుటకు లైసెన్సును పొందియున్న ట్రాక్టర్స్ అండ్ ఫారంఎక్విప్‌మెంటు ప్రైవేట్ లిమిటెడ్‌అనే మద్రాస్ సంస్థ రు 2 కోట్ల మూలధనంతో సింప్సన్ కంపెనీ లిమిటెడ్ మద్రాస్ వారిచే స్థాపించబడినది. ట్రాక్టర్ల ఉత్పత్తికి ముందు ట్రాక్టర్ల భాగాలను తెప్పించి కూర్చేపని ప్రారంభించాలని, ఇవి డీసిల్ యింజన్లతో అమర్చాలని అనుకుంటున్నారు. ఈ కార్యక్రమం కేంద్ర రకం అణురాకెట్లు యివ్వగలమని ప్రభుత్వంచే అనుమతించబడింది అన్నారు

అమెరికా అణురాకెట్లు

అట్లాంటిక్ కూటమి కొనడానికి బ్రిటన్ వైముఖ్య.

పారిస్, డిసెంబరు 17

అట్లాంటిక్ కూటమి సముద్రంనుండి ప్రయోగించే కంద అణు రాకెట్లను అమెరికానుండి కొనడానికి బ్రిటన్ అంగీకరించలేదు

అట్లాంటిక్ కూటమికి అయిదు అణు నౌకలు మెరైన్లను ఇవ్వడానికి అమెరికా సిద్ధంగా వున్నదనీ నిన్న అమెరికా విదేశాంగమంత్రి హెర్టర్ అన్నారు ఆ తరువాత 1964 లో కంద మధ్యరకం అణురాకెట్లు యివ్వగలమని అన్నారు

రాష్ట్రాల ప్రణాళికలు: వార్షికవ్యయ ఖర్చు

తృతీయప్రణాళికా ముసాయిదా నిర్ణయం కన్నా రు. 300 కోట్లు పెరగనున్నదట

న్యూఢిల్లీ, డిసెంబరు 17

గత నెలాఖరులో ప్రణాళికా సంఘ ప్రతినిధులకూ, వివిధ రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులకూ మధ్య జరిగిన చర్చల ఫలితంగా వ